RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY




www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతలరమకృష్ణ | సంపుటి : 11 సంచిక : 417 | శుక్రవారం, జూలై 19, 2024, | పేజీలు - 8 | వెల : 3/-

# రాష్ట్రంలో రుణమాఫీ పండగ

## సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**లక్ష వరకు తొలిదశలో రుణాల మాఫీ సచివాలయం నుంచి అట్టహాసంగా ప్రారంభం**

**తొలిదశలో 11.5 లక్షల మందికి లబ్ది**
**లక్షలోపు రుణాలకు రూ.6,098 కోట్లు జమ**
**ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యం**
**హామీ ఇచ్చిన వరంగల్‌లోనే రాహుల్ కృతజ్ఞతా సబ**



**హైదరాబాద్,జూలై18:** రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సచివాలయంలో ప్రారంభించారు. మొదటి విడతలో భాగంగా రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేయడం కోసం ఏకంగా రూ.6,098 కోట్లను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. దీని ద్వారా 11.5 లక్షల మంది రైతులకు లబ్ది కలగనుంది. రెండో విడతలో భాగంగా రూ.లక్షన్నర రుణమాఫీని ఈ నెలాఖరులోపు చేయనున్నారు. ఇక ఆగస్టు నెల దాటక ముందే రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయనున్నారు. రైతుల రుణమాఫీ కోసం మొత్తంగా రూ.31 వేల కోట్లను ఖర్చు చేయనున్నారు. సచివాలయంలో గురువారం రుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహిఒచారు. ఈ పథకం ద్వారా లబ్ది పొందిన వివిధ జిల్లాల రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖిగా వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పలుచోట్ల జిల్లాల్లో రైతు వేదికల్లో ఉన్న రైతులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడేలా ఏర్పాట్లు చేశారు. రైతులకు రుణమాఫీపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తమకు ఆనందంగా ఉందని, పలువురు రైతులు నేరుగా సిఎంకు వివరించారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్నామని, ఇలా చేస్తారని ఊహించలేదన్నారు. రుణమాఫీపై సోనియా, రాహుల్ మాటకు కట్టుబడి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. వరంగల్ డిక్లరేషన్ మేరకు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో వరంగల్‌లో ఎక్కడైతే రాహుల్ హామీ ఇచ్చారో అక్కడే కృతజ్ఞత సబను ఏర్పాటు చేసి, రాహుల్‌ను ఆహ్వానిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైందని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. తొలివిడతగా రూ.1 లక్ష లోపు రైతు రుణాల మాఫీని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 110 రైతు వేదికల్లోని రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి ఆయన మాటాడారు. మొత్తం 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 కోట్ల నగదు జమ చేసినట్లు తెలిపారు. ఆర్థికశాఖ ఇప్పటికే బ్యాంకులకు నగదు జమ చేసింది. గతంలో రుణమాఫీ అమలు చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేశారు. గత ప్రభుత్వం రుణమాఫీ పథకం సరిగా అమలు చేయలేదు. రైతు డిక్లరేషన్‌లో భాగంగా రైతులకు రుణమాఫీ చేస్తున్నాం. ఇంతకుముందు చెప్పినట్లుగానే ఈ నెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేస్తాం.

## రైతుబంధు నిధుల దారి మళ్లింపు

**7వేల కోట్లు రుణమాఫీకి మళ్లించారన్న కెటిఆర్**



**హైదరాబాద్,జూలై18:** రుణమాఫీ పేరిట రేవంత్ సర్కార్ మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7000 కోట్లు రుణమాఫీకి దారి మళ్లించారని ఆరోపించారు. రైతుబంధు డబ్బు నుంచి కొంత మొత్తం విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్లు చెబుతున్నారన్నారు. 40 లక్షల మందికి పైగా రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హత కల్పించారన్నారు. 2014లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించిందని.. సుమారు 35 లక్షల రైతులకు లబ్ధి చేకూర్చిందని తెలిపారు. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్దిదారుల సంఖ్య సుమారు 37 లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు రూ.2 లక్షల వరకు ఉన్న పంటరుణాలు అన్నీ వెంటనే మాఫీ చేయాలన్నారు. అర్హులైన అందరికీ రైతుబంధు విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## 23 నుంచి శాసనసభ సమావేశాలు

**జులై 25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్**

**హైదరాబాద్,జూలై18:** శాసనసభ,మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. శాసనసభ సమావేశాల నేపథ్యంలో జులై 25 లేదా 26వ తేదీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది .పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పది రోజుల్లో



రైతు భరోసా, కొత్త ఆర్ఓఆర్ చట్టం, తెలంగాణ లోగో మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో పాటు పలు బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో వరుసగా చర్చలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏయే శాఖలకు కేటాయింపులు ఎలా జరపాలనే అంశంపై అధికారులు సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు. దీనికితోడు కేంద్ర బడ్జెట్ తరవతనే బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. కేంద్రం కేటాయింపులను సరిచూసి బడ్జెట్ పెట్టే యోచనలో ఉన్నారు.

### కుక్కల దాడి ఘటనపై

## హైకోర్టు ఆగ్రహం

**చిన్న పిల్లలను రక్షించే మార్గాలు అన్వేషించాలని ఆదేశం**

**హైదరాబాద్,జూలై18:** చిన్నారులపై వీధి కుక్కల దాడిపై హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చిన్నారులపై కుక్కల దాడిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీధి కుక్కల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని కోర్టు



ఆదేశించింది. వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.జీహెచ్ఎంసీ పరిధిలో 3లక్షల 80 వేల వీధికుక్కలు ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. వాటిని సంరక్షణ కేంద్రాలకు తరలించడం సాధ్యం కాదని తెలిపింది. రహదారులపై వ్యర్థాల వల్లే కుక్కల స్వైరవిహారం ఎక్కువైందని కోర్టు పేర్కొంది. వ్యర్థాలను నిర్మూలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి కోర్టు వాయిదా వేసింది. కుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. జవహర్‌నగర్‌లో కుక్కల దాడిలో సంవత్సరం న్నర బాలుడు మృతిచెందిన విషయం తెలిసిందే.

# అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు కరోనా

## ఆరోగ్యంగానే ఉన్నట్లు బైడెన్ వెల్లడి

**వాషింగ్టన్,జూలై18:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు కోవిడ్-19 సోకింది. ఈ మేరకు వైట్‌హౌస్ సమాచారం ఇచ్చింది. బైడెన్‌లో కోవిడ్ -19 లక్షణాలు కనిపించాయి. త్వరగా కోలుకుని తిరిగి వస్తారు, ప్రస్తుతం క్వారంటైన్‌లో ఉన్న ఆయన, తన పనిని కొనసాగిస్తారని అధికారిక ప్రకటనలో తెలిపింది. 81 ఏళ్ల జో బైడెన్ బుధవారం కోవిడ్ పాజిటివ్ పరీక్షించారు. దీంతో సెల్ఫ్ ఐసోలేషన్ కోసం డెలావేర్‌లోని తన బీచ్ హౌస్‌కు వెళ్లారు. దీనికంటే ఒక రోజు ముందు, లాస్ వెగాస్‌లో జరిగిన నేషనల్ కన్వెన్షన్‌లో బైడెన్ పాల్గొన్నారు. యుఎస్ ప్రెసి డెంట్ పూర్తిగా వ్యాక్సిన్ తీసుకున్నారని, కోవిడ్ -19 బూస్టర్ డోస్ కూడా పొందారని వైట్ హౌస్ తెలిపింది. ఇటీవలి బూస్టర్ మోతాదు సెప్టెంబర్ 2023లో అందించినట్లు వెల్లడించింది. ఆ త ర్వాత కూడా అతనికి కోవిడ్ సోకింది. అయినప్పటికీ, కోవిడ్



లక్షణాలు చాలా తేలికపా టివిగా ఉన్నట్లు, త్వరలోనే కోలుకుంటారని వైట్ హౌజ్ వర్గాలు పేర్కొన్నాయి. తనకు కోవిడ్ సోకినట్లు అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫామ్ ఎక్స్‌లో తెలిపారు. 'కోవిడ్ -19 బారిన పడ్డాను, కానీ నేను క్షేమంగా ఉన్నాను, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు. ఈ వ్యాధి నుండి కోలుకునేందుకు ఒంటరిగా ఉం టాను. ఈ సమయంలో కూడా అమెరికన్ ప్రజల కోసం పని చేస్తాను అని తెలిపారు. తాను స్వల్ప అస్వస్థతకు మాత్రమే గురయ్యానని బైడెన్ మరో ట్వీట్‌లో తెలిపారు. బైడెన్‌కు శ్వాసకోశ లక్షణాలు ఉన్నాయని అమెరికా అధ్యక్షుడి అధికారిక వైద్యులు వెల్లడించారు. జలుబు, దగ్గు, ఇతర సాధారణ రోగ లక్షణాలతో బాధపడుతున్నారని తెలిపారు. శ్వాస రేటు, ఊపిరి తీసుకునే రేటు, రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు అన్నీ సాధారణ స్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు. అక్షుఎఆ-19 పరీక్ష నిర్వహించడంతో పాజిటివ్ వచ్చిందని. అఆఅ మార్గదర్శకాలకు అనుగుణంగా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

కాగా, జో బైడెన్ చివరిసారిగా జూలై 2022లో కోవిడ్ బారిన పడ్డారు. ఇదిలావుంటే, అమెరికా సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, దేశంలో ఇటీవలి కాలంలో కోవిడ్ -19 కేసులు పెరిగాయి.

### కవితకు ఎయిమ్స్‌లో పరీక్షలకు

## కోర్టు ఆదేశం

**జ్యుడీషియల్ కస్టడీ జులై-22 వరకు పొడిగింపు**



**న్యూఢిల్లీ,జూలై18:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎయిమ్స్‌లో చికిత్స పరీక్షలు నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. అలాగే కవిత జ్యుడీషియల్ కస్టడీ జులై-22 వరకు మరోసారి న్యాయస్థానం పొడిగిఒచింది. కవిత .అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. జ్వరంతో బాధపడుతున్న ఆమెను మంగళవారం ఢిల్లీలోని దీన్ దయాల్ ఆస్పత్రికి తరలించి సుమారు రెండు గంటలపాటు చికిత్స చేయగా కుదుటపడ్డారు. ఆస్పత్రి నుంచి మళ్లీ తీహార్ జైలుకు తరలించారు. కాగా.. కవితకు వైద్య పరీక్షల కోసం ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా..న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఎయిమ్స్ ఆస్పత్రిలో కవితకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులకు.. కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వైద్య పరీక్షలు అనంతరం నివేదికను కోర్టుకు అందించాలని కోర్టు సూచించింది. కాగా.. కవిత జ్యుడిషియల్ కస్టడీ ముగియగా.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జైలు అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ క్రమంలో తనకు ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను, పరీక్ష ఫలితాల్లో వ్యత్యాసాలను మొత్తం పూసగుచ్చినట్లుగా న్యాయమూర్తి దృష్టికి కవిత తీసుకొచ్చారు. అస్వస్థత కారణంగా ఇటీవలే దీన్ దయాళ్ ఆసుపత్రిలో కవితకు పరీక్షలు నిర్వహించి నట్లుగా కోర్టుకు సీబీఐ, ఈడీ తరఫున లాయర్లు వివరించారు. గురువారం విచారణ సందర్భంగా ప్రైవేట్ ఆస్పత్రిలో చెకప్ కోసం కవిత తరఫున న్యాయవాదులు దరఖాస్తు చేసుకున్నారు.

### జగన్నాథ ఆలయంలో

## రాజకోట రహస్యం

**భువనేశ్వర్,జూలై18:** భారతీయ సంస్కృతిలో అదో అద్భుతం. అలాంటి పుణ్యక్షేత్రం ఇప్పుడు అపూర్వమైన భాండాగారాంతో ప్రపంచం దృష్టిని ఆకర్శిస్తోంది. రత్నభాం డాగారాన్ని తెరిచి, రహస్య ప్రదేశాలకు తరలించారు. ఇందులో సొమ్ము ఎంతటి విలువ కలిగి ఉందో అన్నది చర్చగా మారింది. నిజానికి పూరీ క్షేత్రం అంతా అద్భుతమే. పౌరాణిక-చారిత్రిక ప్రాధాన్యం కలిగిన పుణ్యక్షేత్రం. పూరీ. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఒకానొక దివ్యయాత్రా ధామం.

అక్కడ విగ్రహం నుంచి ప్రసాదం వరకూ అంతా విశిష్టమే. ఆషాడ మాసంలో జరిగే జగన్నాథ రథయాత్ర మహిమ కూడా అలాంటిదే. మన సంస్కృతీ-సంప్రదాయాల కూ ఇక్కడి యాత్రకూ సంబంధమేంటి? జగన్నాథుడు దేవేరులతో కాక సోదర-సోదరీ మణులతో దర్శనమిస్తాడు ఎందుకు.. వైష్ణవాలయాల్లో పూరీ జగన్నాథ్‌కి విశిష్ట స్తానముంది. ఆదిశంకరుల వారి దృష్టిలో ఈ క్షేత్రానికి విశేష ప్రాముఖ్యత వుంది.

# రాజీనామాపై నాలుక మడతేసిన హరీష్ రావు

## అన్ని హామీలు అమలు చేస్తేనే ..అంటూ మెలిక

**హైదరాబాద్,జూలై18:** రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తాన న్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు నాలుక మడతేశారు. రుణమాఫీపై తాను చెప్పినట్లుగానే రాజీనామా చేస్తా కానీ రేవంత్ ప్రభుత్వం అన్ని హామీలను అమలు చేయాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు. ఆగస్ట్ 15లోపు రైతు రుణమాఫీ హామీని అమలు చేస్తే హరీష్ రావు రాజీనామా చేస్తాననిఛాలెంజ్ విసిరారని, ఆ సంగతేంటో ముందు చెప్పాలని సోషల్ మీడియాలో కాంగ్రెస్ హడావిడి చేస్తోంది. రైతు రుణమాఫీని ముందుగానే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, తమ చిత్తశుద్ధి నిరూపించుకుంటోందని, హరీష్ రావు రాజీనామా చేసి తన మాట



నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ నేతలు అన్నారు. ఈ ప్రశ్నలకు హరీష్ తాజాగా సమాధానమిచ్చారు. తానిప్పటికీ రాజీనామా ఛాలెంజ్‌కి కట్టుబడి ఉన్నానని, అయితే తాను చెప్పినట్టుగా కాంగ్రెస్ అన్ని హామీ లు అమలు చేయాలని అన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలతోపాటు 13 హామీలను కూడా అమలు చేయా లని డిమాండ్ చేసారు. రైతు రుణ మాఫీ సహా, అధికారంలోకి వస్తే 100 రోజుల్లోగా అమలు చేస్తామన్న హామీలన్నిటినీ నెరవేరిస్తే తాను తప్పకుండా రాజీ నామా చేస్తానన్నారు హరీష్ రావు.

# యూపిలో పట్టాలు తప్పిన ఎక్స్‌ప్రెస్ రైలు

**నలుగురు మృతి...20మందికి పైగా గాయాలు**

**లక్నో,జూలై18:** మరోరైలు పట్టాలు తప్పింది. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో చండీగఢ్- డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. గురువారం మధ్యాహ్నం 2.35 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మృతిచెందగా.. దాదాపు 20 మందికి పైగా గాయపడినట్లు యూపీ ఉపముఖ్యమంత్రి బ్రజేశ్ పాథక్ తెలిపారు. ఈ రైలు బుధవారం రాత్రి చండీగఢ్ స్టేషన్ నుంచి అస్సాంలోని డిబ్రూగఢ్‌కు బయల్దేరింది. గురువారం మధ్యాహ్నం యూపీలోని ఝులాహి రైల్వే స్టేషన్‌కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. నాలుగు ఏసీ బోగీలు సహా 12 బోగీలు పట్టాలు తప్పాయి. ఒక పక్కకు ఒరిగిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.సమాచారమందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# వేతనాలను చెల్లించాలంటూ ప్లాంట్ ఎక్కి కార్మికుల నిరసన



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని డ్రగ్స్ పరిశ్రమలో 300 మంది కార్మికులకు గత ఏడు నెలలుగా వేతనాలను చెల్లించడం లేదని గురువారం పరిశ్రమలోని ఎస్ఆర్పి ప్లాంట్ పైకి ఎక్కి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. యజమాన్యం వెంటనే తమ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశడ్డారు. కార్యక్రమంలో పరిశ్రమ కార్మికులు పాల్గొన్నారు.

# పిలవకుండానే ముందు వరసలో కూర్చుంటారా..?

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆగ్రహం



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కుంచర్ల ప్రభాకర్ కు సొంత కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగ్రహం ఎదురైంది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా జిన్నారం మండలం సోలక్పల్లి గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రుణమాఫీ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ ముందు వరుసలో కూర్చోవడాన్ని మండల మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, మండల హర్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ హెూదాతో ముందు వరుసలో కూర్చున్నారని ప్రశ్నించారు.గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు బీఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ నాయకులను ఇబ్బందులకు గురిచేసి.. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేసిన వ్యక్తి.. నేడు ముందు వరుసలో ఎలా కూర్చుంటాడని ప్రశ్నించారు. స్వలాభాల కోసమే పార్టీ మారాడని అన్నారు. తక్షణమే అక్కడి నుంచి లేచి వెళ్లాల్సిందిగా డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. వేరే గత్యంతరం లేక ప్రభాకర్ అక్కడి నుంచి లేచి వెళ్లిపోయారు. ఎమ్మెల్యే గుడెం మహిపాల్ రెడ్డి జోక్యం చెప్పారు. కాగా పార్టీ మారిన వ్యక్తికి తగ్గిన గుణపాఠం ఎదురైందని బీఆర్ఎస్ నాయకులు కూడా హర్షం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం

## భక్క సత్యనారాయణ గౌడ్



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని ఇమాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బక్క సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శీల యాదగిరి కార్యకర్తలతొ కలసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల క్షేమామే ద్యేయంగా 2 లక్షల రుణ మాఫీ అమలు చేస్తున్నా సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఇమాంపూర్ గ్రామ పంచాయతీ వద్ద క్షిరాబిషేకం చేశారు. రైతూ ను రాజునూ చేయాలన్న ఆశయంతో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది అని, రైతు దేశానికి వెన్నుముక అన్నా మాటను నిజం చేస్తున్నా విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుంది అని ఇమాంపూర్ గ్రామ మండల నాయకులు బక్క సత్యనారాయణ గౌడ్ , అన్నారు.ఈ కార్యక్రమంలో శీల యాదగిరి, నవీన్, ముత్యాలు ,స్వామి, ప్రదీప్, రాజు ,వెంకటయ్య ,మహేష్ , స్వామి, కృష్ణ, దశరథ్, రాములు, బిక్షపతి, నర్సింలు, ఎం స్వామి, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# మెదక్ కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన చేగుంట మీడియా బృందం



**చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి ప్రవీణ్:**మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం నుండి ఈ రోజు నూతనంగా ఎంపికైన మెదక్ కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా ప్రశంషాలు అందుకున్నారు మరియు ,చేగుంట మీడియా బృందం తెలంగాణ అల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ,మీడియా కార్డ్స్ ను కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది .కామ్మరి వెంకటేశం స్టేట్ ప్రెసిడెండ్ మీయపురం రాజు మండల ప్రెసిడెంట్ ,సోమా ప్రవీణ్ మండల వాయిస్ ప్రెసిడెంట్ ,సూర్య ప్రకాష్ కార్యదర్శి చౌదరి శ్రీనివాస్ ,సోమా వెంకటి ,నాగార్జున ,గౌడ్ కొండి శ్రీనివాస్ ,చిక్కుడు మహేష్ ,వీరికి వారి చేతుల మీదుగా అందజేయడం జరిగినది.

# దేశంలోనే చారిత్రాత్మకం రైతు రుణమాఫీ:ఎమ్మెల్యే జిఎంఆర్

**ఒకే విడతలో 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ**
**ఆరు గ్యారంటీల అమలే ప్రథమ ప్రాధాన్యత**
**రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**జిన్నారం మండలం సోలక్ పల్లి గ్రామంలో రైతు రుణమాఫీ సంబరాలు**
**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**





**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** దేశం లోనే మొట్టమొదటిసారిగా రైతుల సంక్షేమం కోసం ఒకే విడతలో 31 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా రైతు రుణమాఫీ ప్రక్రియలో మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేసిన శుభసందర్భంగా గురువారం సాయంత్రం జిన్నారం మండలం సొలక్ పల్లి గ్రామ పరిధిలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సంబరాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రుణమాఫీ పొందిన రైతులకు మిఠాయిలు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీకి అనుగుణంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 31 వేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఆగస్టు నెలాఖరులోపు రెండు లక్షల రూపాయల లోపు రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ అంశాన్ని గడపగడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. మొదట విడతలో పటాన్చెరు నియోజకవర్గ



వ్యాప్తంగా ఏడు క్లస్టర్ల పరిధిలోని 2843 రైతులకు లక్ష రూపాయల రూపు రుణాలు మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. రుణమాఫీ ప్రక్రియ అనంతరం తిరిగి రుణాలను అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు ఇంట సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం మధు, గాలి అనిల్ కుమార్, ప్రభాకర్, రవీందర్ గౌడ్, విజయ్ కుమార్, వడ్డే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, వ్యవసాయ శాఖ అధికారులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# రుణమాఫీ చేస్తాం మాట ఇచ్చాం చెశాం: నీలం మధు

**మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు**
**తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఈ రోజు చిరస్థాయిగా నిలిచిపోతుంది- నీలం మధు ముదిరాజ్.**







**జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు రుణమాఫీ ప్రారంభించారని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు,ఈ సందర్భంగా జిన్నారం మండలం సోలక్పల్లి రైతు వేదికలో సంబరాలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఏడుపాయల దుర్గమ్మ పై ఒట్టు పెట్టి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు రుణమాఫీ పక్కాగా అమలు చేశామని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు.అభివృద్ధి, సంక్షేమాని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీలో అందరిని కలుపుకుని వెళతామన్నారు అలాగే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, గాలి అనిల్ కుమార్ ను కలుపుకుని పోతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి అనిల్ కుమార్,మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండలాధ్యక్షులు వడ్డె కృష్ణ, కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, విజయ్ కుమార్,ప్రభాకర్,మహేష్,శ్రీనివాస్, మాణిక్ రావు,వెంకటేశ్,శ్రీశైలం,భాస్కర్,మల్లేష్,గణేష్, సత్యా నారాయణ,మల్లేష్, స్థానిక నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అడవిలోంచి వాహనాలు వెళితే చర్యలే : ఫారెస్ట్ అధికారి చంద్రశేఖర్





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లోని కొండాపూర్ శివారులోనీ అడవి ప్రాంతం నుండి మట్టి వాహనాలు తిరగకుండా కాలువను తీసినట్లు మనోహరాబాద్ ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చంద్రశేఖర్ తెలిపారు అడవి ప్రాంతం నుండి వాహనాలు తిరుగుతున్నాయన్న ఫిర్యాదు రావడంతో తాము మీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు అటవీ నుండి చెట్లను నరకడం గానీ వాహనా లు తిరగడం గాని నిషేధమని తమ శాఖ అనుమతి లేనిది అటవీ ప్రాంతంలోకి వెళ్లరాదని తెలిపారు. ఈ ప్రాంతం నుండి కొందరు టిప్పర్ల ద్వారా మట్టిని అడవి ప్రాంతం నుండి కంపెనీలకు తరలిస్తున్నారని అనుమతి లేకుండా వాహనాలు తిరిగితే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని చంద్రశేఖర్ హెచ్చరించారు. వీటితోపాటు బీట్ ఆఫీసర్ రజిని పాల్గోన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం




**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కౌన్సిలర్లు, కార్యకర్తలు కలసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు క్షేమామే ద్యేయంగా 2 లక్షల రుణ మాఫీ అమలు చేస్తున్నా సందర్భంగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షిరాబిషేకం చేశారు. రైతూ ను రాజునూ చేయాలన్న ఆశయంతో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది అని, రైతు దేశానికి వెన్నుముక అన్నా మాటను నిజం చేస్తున్నా విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుంది అని నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం లో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ మధిరెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఎండోమెంట్ కార్యాలయం ముందు రైతుల ధర్నా

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.** సంగారెడ్డి జిల్లా లో సాగుచేసుకుంటున్న భూమి రైతులకే కేటాయించాలని కోరుతూ సంగారెడ్డి లోని ఎండోమెంట్ కార్యాలయం ముందు చేగుంట మండలం చిటోజు పల్లి గ్రామ రైతులు గురువారం ధర్నా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ 200 మంది రైతులు భూమి సాగు చేసుకుంటున్నారని చెప్పారు. గత కొన్నియలుగా భూమిని దున్నుకుంటున్న రైతులు పంటలను పండించుకుంటూ హాయిగా ఉన్న వారిని గవర్నమెంట్ విధానాలు ఆ గ్రామంలో రైతులకు మధ్య చిచ్చుపెట్టే విధానం చూస్తుందని మల్లేశం తెలిపారు. ఆనవాయితీగా దున్నుకుంటున్న వారి భూమిని వారికి రైతులకు పట్టాలు ఇచ్చేవరకు ఆందోళన కొనసాగుతుందని పేర్కొన్నారు. భూములను ఎక్కడి నుంచో వేరే భూములను తెచ్చుకోవడం అని చెప్పడం లేదు మేము దున్నుకుంటున్న భూములను మాకు పట్టా పాస్ బుక్కులు ఇచ్చి ఆదుకోవాలని వారు కోరుకుంటున్నారు. అలాంటప్పుడు రెండో మంట కార్యాలయం వారు ఆలోచించి రైతుల విధానాలను తప్పు పట్టకుండా రైతులకు పట్టా సర్టిఫికెట్లు గాని పట్ట పాసుబుక్కులు గాని ఇచ్చి ఆదుకోవాలని పేర్కొన్నారు.

# మాటిచ్చాం నిలబెట్టుకున్నాం

## అన్నదాతల ఆనందం





**చోట కుర్//వస్తావా తెలంగాణ న్యూస్ జూలై 18 కృష్ణ కాంత్ ప్రతినిధి** గురువారం రోజున మొదటి విడతలో రైతులకు లక్ష రుణమా ఫీ ఆయన సందర్భంగా పుల్కల్ చోట కుర్ మండల్ గోగులూరు రైతు వేదికలో మాఫీ అయిన పత్రాలు అందజేసి రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తో కలిసి సంబరాలు నిర్వహించారు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి సీఎం రేవంత్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుర్గా రెడ్డి, నత్తి దశరథ్ రామచంద్రారెడ్డి మౌలానా, మాజీ మండల అధ్యక్షులు గోవర్ధన్ ముదిరాజ్ శ్రీహరి, రామ్ రెడ్డి విక్రమ్ భానుచందర్, రెండు మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**చౌట కుర్,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా చౌట కుర్ మండల కేంద్రంలో రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశానుసారం పలు గ్రామాల 31 చెక్కులు లబ్ధిదారులకు గురువారం రోజున చౌట కుర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్ మాజీ జెడ్పిటిసి సుభాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుల అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ తాసిల్దార్ అనుదీప్ ఆర్ ఐ నాగరాజు, యాదగిరి, అశోక్, మండల మైనార్టీ అధ్యక్షులు మౌలానా గోవర్ధన్, ఈశ్వర్ గౌడ్, రామ్ రెడ్డి, భానుచందర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు


# 18 వేల వేతనం ఇవ్వాలి

### -సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి



**నర్సాపూర్, వాస్తవ తెలంగాణ** //గురువారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆశ వర్కర్లకు పిక్సుడ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆశ వర్కర్లు సమ్మె చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆశ వర్కర్లకు వేతనం 18వేల రూపాయలు, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చింది. ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని చెప్పింది. ఆశల అంశాలను పరిశీలించి ఒక నివేదికను తయారు చేసి అమలు చేస్తామని చెప్పడం జరిగింది. ఆ శాఖ కమిషనర్ కరోనా రిస్క్ అలవెన్స్, పి ఆర్ సి, ఏరియర్స్, 50 లక్షల ఇన్సూరెన్స్, మట్టి ఖర్చుల కోసం 50 వేల రూపాయలు ఇస్తామని హామీలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కాబట్టి ఈ హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రేణుక, గోపమ్మ, మాధవి ,లక్ష్మి , అంజలి,పద్మ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది



**సంగారెడ్డి వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.** ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా రైతులకు రుణమాఫీ 7 నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని టీజీఐఐసి చైర్మన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి లోని రైతు వేదికలో ముఖ్యమంత్రి కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని గురువారం రైతులతో సహా తిలకించారు. ఆమె మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వం అని చెప్పారు. తెలంగాణలో రాష్ట్రం 10 సంవత్సరాల నుంచి అనేక విధాల నష్టపోయిందని రాష్ట్రం సుబ్బు కిచెన్ గా ఉండాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారెంటీలను మేము ప్రకటిస్తున్నామని ఎన్నికల హామీలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కొక్కటి హామీలు నెరవేర్చుకుంటూ అన్ని పథకాలు కచ్చితంగా అమలు చేసి తీరుతామని అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, పిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు, తుపాజి అనంతకృష్ణ పాల్గొన్నారు.

# రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

**-భారతదేశానికె తెలంగాణ దిక్సూచి.**
**-తెలంగాణ నే మోడల్ కాబోతుంది.**
**-నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి.**



**నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//**
ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడిగా మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు లక్ష రుణమాఫీ చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి నర్సాపూర్ ప్రధాన కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గురువారం ఈ సందర్భంగా టిపీసీసీ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, లు మాట్లాడుతూ ఆనాడు రాహుల్ గాంధీ వరంగల్ లో రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీకి కట్టుబడిగా మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందని తుక్కుగూడ సభలో సోనియా గాంధీ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రం అనేక విధాలుగా నష్టపోయిందని ఇకముందు రాష్ట్రం సుభీక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన 6 గ్యారెంటీలను మేం ప్రకటిస్తున్నామని ఎన్నికల హామీలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కొక్కటిగా హామీలు నెరవేర్చుకుంటూ అన్ని పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతాం అని అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి అన్నటుగా గుజరాత్ మోడల్ అనే కాకుండా తెలంగాణ మోడల్ భారతదేశం మొత్తం మారుమోగేలా తెలంగాణ రాష్ట్రాన్ని చేస్తామని మాట ఇచ్చినట్టుగా చేసి చూపిస్తున్నారని ఆవుల రాజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం నాయకులు రవీందర్ రెడ్డి శ్రీనివాస్ గుప్త సురేష్ నాయక్ హబీబ్ ఖాన్ మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్ నాయక్ మాజీ శ్రీనివాస్ గౌడ్ రిజ్వాన్ అజ్మత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## రైతు వేదికలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు ....



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట రైతు రుణమాఫీ చేసినందుకుగాను మహాలింగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలో భాగంగా రుణమాఫీ చేసినందుకుగాను రైతులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మహాలింగాపురం రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాలాభిషేకం చేశారు రైతు రుణమాఫీ చేయడంతో రైతులు పార్టీ కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు రామ్ రెడ్డి, లక్ష్మారెడ్డి , శంకర్, కాజా ఖాన్, అంతారం రవీందర్ , శ్రీనివాస్, కంది గోవర్ధన్ రెడ్డి, దాసు, చింటూ, లక్ష్మణ్ , సత్యం, కిష్టయ్య , అంతయ్య , పెద్ద ఎత్తున రైతులు . పాల్గొన్నారు.

## సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఆశ వర్కర్ల ధర్నా




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.** ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు గురువారం ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు నెలకు 18000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాద బీమా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చింది. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని తెలిపింది ఆశయాలను పరిశీలించి ఒక నివేదికను తయారుచేసిమని చెప్పడం జరిగింది. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు. ఆశ వర్కర్ల డిమాండ్లను చేయని పక్షంలో మా యొక్క ధర్నాను మరింత ముందుకు తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తామని వారు డిమాండ్ చేశారు.

# మొక్కల నిర్వహణ పద్ధతులు ఇవేనా



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.**
సంగారెడ్డి పట్టణంలోని ప్రధాన రహదారిపై పక్కన నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి. మొక్కలను సంరక్షించవలసిన మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వలన చెత్తకుప్పలుగా మారుతున్నాయి. మొక్కలు నాటినప్పటి నుండి నీళ్లు పిట్టక ఎండిపోతున్నాయి అలాగే మొక్కల మధ్యలో చెట్లాచెదారం చేరి దుర్గంధంగా మారింది నాటిన మొక్కలను సంరక్షించవలసిన చూడవలసిన మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. చెత్తాచెదారంలో మొక్కలు ఎలా పెరుగుతాయని స్థానికులు అధికారులను స్పందించాలని మొక్కలకు నీళ్లు పోసి సంరక్షించాలని కోరుతున్నారు.

## శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో భక్తుల సందడి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.**
ఆషాడ మాసం పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. భక్తులు అమ్మవారికి నైవిద్యాలను సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. మహిళలు తలపై బోనాలను ధరించి అమ్మవారికి సమర్పించారు, నల్ల పోచమ్మ అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆషాడ మాసంలో బోనాలు పోచమ్మ దేవాలయంలో అలాగే ఎల్లమ్మ దేవాలయంలో భక్తులందరూ ప్రత్యేక పూజలు బోనాలు చేయడం ఆనవాయితీగా వస్తున్న పనిని ప్రజలు తెలిపారు. ఈ ఆచారాలు ప్రతి సంవత్సరం చేస్తామని భక్తులు తెలిపారు.

## రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే: చిట్కుల మహిపాల్ రెడ్డి

**భారతదేశానికె తెలంగాణ దిక్సూచి: పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి**



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడిగా మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు లక్ష రుణమాఫీ చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు మనోహరాబాద్ చౌరస్తా నుండి రైతు వేదిక వరకు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గురువారం ఈ సందర్భంగా చిట్కాల మహిపాల్ రెడ్డి, పిఏసి చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి లు మాట్లాడుతూ ఆనాడు రాహుల్ గాంధీ వరంగల్ లో రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీకి కట్టుబడిగా మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందని తుక్కుగూడ సభలో సోనియా గాంధీ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రం అనేక విధాలుగా నష్టపోయిందని ఇకముందు రాష్ట్రం సుభీక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన 6 గ్యారెంటీలను మేం ప్రకటిస్తున్నామని ఎన్నికల హామీలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కొక్కటిగా హామీలు నెరవేర్చుకుంటూ అన్ని పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతాం అని అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి అన్నటుగా గుజరాత్ మోడల్ అనే కాకుండా తెలంగాణ మోడల్ భారతదేశం మొత్తం మారుమోగేలా తెలంగాణ రాష్ట్రాన్ని చేస్తామని మాట ఇచ్చినట్టుగా చేసి చూపిస్తున్నారని చిట్కుల మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి , ఎలక్షన్ రెడ్డి , ఆర్డీవో జయ చంద్రారెడ్డి , ఎమ్మార్వో చంద్రశేఖర్ , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి , ఫ్యాక్స్ డైరెక్టర్ జావిద్ పాషా , కృష్ణ గౌడ్ , సురేష్ గౌడ్, రమేష్, రాము యాదవ్ , ఆంజనేయులు, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు , రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమికి సైన్ బోర్డు ఏర్పాటు



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ప్రభుత్వ భూముల రక్షణకు సైన్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు మనోహరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశంతో కాళ్ళాకల్ గ్రామ శివారులో గల సర్వే నెం. 368, 369, మొత్తం విస్తీర్ణం.7.21 ఎకరాల ప్రభుత్వ భూమి అని చూపుతూ ప్రభుత్వ సైన్ బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఇట్టి భూమిని ఎవరైనా ఆక్రమించినచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు మండలంలోని దేవాలయ బుములను ఆక్రమించిన అన్యక్రాంతమైన వాటిని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు

## అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ పట్టణనికి చెందిన నరసింహ చారి గోల్డ్ స్మిత్ వర్క్స్ యజమాని రాయవరపు నరసింహ చారి(35) అప్పుల బాధతో బుధవారం సాయంత్రం బంగారాన్ని కరిగించి యాసిడ్ తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా చుట్టుప్రక్కల దుకాణ యజమానులు చూసి అతనిని వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయాడని తూప్రాన్ ఎస్సై2యాదగిరి తెలిపారు. నరసింహ చారి నాలుగు సంవత్సరాల క్రితం తూప్రాన్ లో ఇల్లు కొని దానిపై బ్యాంకులో 17 లక్షల రుణం తీసుకున్నాడని ఇతర అవసరాలకు సుమారు 6 లక్షల రూపాయలు అప్పులు అయ్యాయని అప్పుల వారు డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి తీసుకు రావడంతో మనస్థాపానికి గురైన నరసింహ చారి ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య కవిత పోలీసు ఫిర్యాదు చేశారు . కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ శివానందం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**: ఆర్డిఓ జయచంద్ర రెడ్డి - డిఎస్పి వెంకటరెడ్డి**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని వాటికి దూరంగా ఉండాలని తూప్రాన్ ఆర్టీవో జయచంద్ర రెడ్డి , డీఎస్పీ సోమ వెంకట్ రెడ్డి ,లు అన్నారు . గురువారం రోజున తూప్రాన్ శివారు లోని టోల్ ప్లాజా వద్ద గల తెలంగాణ గురుకుల పాఠశాలలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు చదువులో ప్రథమ శ్రేణి గా అకుంఠిత దీక్షతో చదవాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తెలిపారు. డ్రగ్స్. గంజాయి సిగరెట్. ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు కావద్దని ఎక్కడైనా మత్తు పదార్థాలు గానీ గంజాయి చాక్లెట్లు గాని విక్రయిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు




తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై నే దృష్టి పెట్టాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెడుసావాసాలు చేయవద్దని కోరారు విద్యార్థులు ఒకరినొకరు స్నేహభావంతో మెలగాలని పోట్లాడుకోకూడదని మంచిగా చదువుకొని తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని సూచించారు విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్న పాఠశాల ప్రిన్సిపాల్ గాని వార్డెన్ కు గాని సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు గొడవ పెట్టుకోవద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై శివానందం , ప్రిన్సిపల్ ప్రసాద్ , స్కూల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిపై దాడి..

## పుంగనూర్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తత



**అమరావతి :** టీడీపీ దాడుల్లో గాయపడ్డ వైసీపీ కార్యకర్తలకు పరామర్శించేందుకు వచ్చిన ఎంపీ మిథున్ రెడ్డి పై గురువారం చిత్తూరు జిల్లా పుంగనూర్‌లో దాడి జరిగింది. గురువారం మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంటికి రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి రాకను తెలుసుకున్న టీడీపీ శ్రేణులు రెడ్డప్ప ఇంటిపై రాళ్లతో దాడులకు దిగారు. దీంతో వైసీపీ శ్రేణులు సైతం ప్రతిదాడికి దిగడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పరస్పర దాడిని ఆపేందుకు వెళ్లిన పోలీసులకు సైతం గాయాలయ్యాయి.ఎంపీ మిథున్‌రెడ్డి, వైసీపీ నాయకుల వాహనాలను టీడీపీ శ్రేణులు ధ్వంసం చేశారు. పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా ఎంపీ మిథున్‌రెడ్డిని బయటకు వెళ్లవద్దని సూచించారు. ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ డైరెక్షన్‌లోనే పుంగనూర్‌లో దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులపై వరుస దాడులు జరుగుతుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించే వాతావరణం లేకుండా చేస్తున్నారని విమర్శించారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతుందని ఆరోపించారు. ఎవరికీ అధికారం శాశ్వతం కాదని గుర్తించుకోవాలని సూచించారు.

## కుప్వారాలో ఎన్‌కౌంటర్..

## ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టిన సైన్యం..



**హైదరాబాద్ :** ఉత్తర కశ్మీర్ కుప్వారా జిల్లాలోని కెరాన్ సెక్టార్‌లో భద్రతా భలగాలు, ఉగ్రవాదులకు మధ్య గురువారం ఎదురుకాల్పులు జరిగాయి. కెరాన్ సరిహద్దు ప్రాంతంలోని భారత్–పాకిస్థాన్ నియంత్రణ రేఖ సమీపంలో కాల్పులు చోటు చేసుకున్నాయి. ఆర్మీకి చెందిన 6 ఆర్‌ఆర్, ఎస్‌ఓజీ సైనికులు, స్థానిక పోలీసులు సంయుక్త ఆపరేషన్‌లో ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ప్రతికూల పరిస్థితుల్లో బలగాలు ఉగ్రవాదులను వేటాడుతున్నాయి. స్థానికంగా వర్షాలు కురుస్తున్నాయి. దట్టంగా మేఘాలు, కొండ ప్రాంతాల్లో మంచు కమ్మేసినా బలగాలు ఉగ్రవాదుల కోసం ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నది.మరో వైపు దోడాలోనూ ఎన్‌కౌంటర్ కొనసాగుతున్నది. సోమవారం నుంచి ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నాలుగు రోజులుగా బలగాలు ఉగ్రవాదుల కోసం గాలిస్తున్నా ఇప్పటి వరకు ఆచూకీ దొరకలేదు. దట్టమైన అడవులు, ఎత్తయిన పర్వతాలు, ప్రతికూల వాతావరణం భద్రతా బలగాలకు సవాలుగా నిలుస్తున్నా.. సైనికులు ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఎలాగైనా ఉగ్రవాదులను హతమార్చి ప్రతీకారం తీర్చుకోవాలని కృతనిశ్చయంతో ఉన్నారు. ఉగ్రవాదులను త్వరలోనే అంతమొందిస్తామని అధికారులు స్పష్టం చేశారు.ఇంకా ఆపరేషన్ కొనసాగుతుందని రాంబన్–దోడా రేంజ్ డీఐజీ శ్రీధర్ పాటిల్ పేర్కొన్నారు. దోడాలోని కస్తిగర్ ప్రాంతంలో తెల్లవారుజామున 2 గంటల సమయంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు గాయపడ్డారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం వారిని కమాండ్ ఆస్పత్రికి తరలించారు. ఆ ప్రాంతంలో తనిఖీలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. బుధవారం రాత్రి అనుమానాస్పద కార్యకలాపాలను సైన్యం గుర్తించింది. ఆ తర్వాత వెంటనే భద్రతా బలగాలను రంగంలోకి దించింది. ఈ క్రమంలో ఉగ్రవాదులకు, బలగాలకు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు.

## బంగ్లాదేశ్‌లో ఆందోళనలు.. ప్రయాణాలు వద్దంటూ

## భారతీయులకు సూచనలు

**న్యూఢిల్లీ/ఢాకా:** బంగ్లాదేశ్‌లో ప్రత్యేక రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు తీవ్రమవుతున్నాయి. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా 1971 స్వాతంత్ర్య యుద్ధంలో పాల్గొన్న వారి వారసులతో సహా కొన్ని వర్గాలకు సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించడంపై ఆ దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. గురువారం రాజధాని ఢాకాతోపాటు ఇతర నగరాల్లో విద్యార్థులు, పోలీసుల మధ్య ఘర్షణలు జరిగాయి. దీంతో టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించి



ఆందోళనకారులను చెదరగొట్టారు.కాగా, బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఈ పరిణామాల నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న భారతీయులకు కేంద్ర ప్రభుత్వం పలు సూచనలు జారీ చేసింది. బంగ్లాదేశ్‌లోని భారతీయ నివాసితులు ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించింది. బయటకు వెళ్లవద్దని, కదలికలను తగ్గించాలని ఢాకాలోని భారత హైకమిషన్ కోరింది. ‘బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న పరిస్థితుల దృష్ట్యా, అక్కడ నివసిస్తున్న భారతీయ కమ్యూనిటీ సభ్యులు, భారతీయ విద్యార్థులు ప్రయాణానికి దూరంగా ఉండాలి. నివాస ప్రాంగణం వెలుపల కదలికలను తగ్గించాలి’ అని ఒక ప్రకటన జారీ చేసింది.మరోవైపు బంగ్లాదేశ్‌లోని భారతీయ నివాసితులకు ఏదైనా అత్యవసరం లేదా సహాయం అవసరమైతే 24 గంటల ఎమర్జెన్సీ నంబర్‌లలో హైకమిషన్, అసిస్టెంట్ హైకమిషన్‌లను సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగరేణి కార్మిక నాయకుల అరెస్టు

## ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం



**హైదరాబాద్ :** సింగరేణ కార్మిక నాయకుల అరెస్టు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని సంఘం గౌరవాధ్యక్షుడు, కొత్తగూడెం కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ కొంగు బంగారమైన బొగ్గుగనులను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టవద్దని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న నాయకులను అరెస్టు చేయడాన్ని ఎమ్మెల్యే కూనంనేని తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని వ్యాఖ్యానించారు.కేంద్రం బొగ్గుగనులను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నాన్ని నిల్వరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.
బహిరంగంగా చెప్పలేని పరిస్థితి ఉంటే నిరసన తెలియజేసే హక్కైనా ప్రజా సంఘాలకు ఇవ్వాలని ఆయన హితవు పలికారు. సింగరేణినిని కాపాడుకునేందుకు ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. భవిష్యత్‌లో ప్రజాఉద్యమాలను అడ్డుకునే చర్యలు పాల్పడవద్దని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# బడ్జెట్‌లో పన్నులు తగ్గాలి..

# దేశంలోని 56 శాతం మందిది ఇదే మాట

**న్యూఢిల్లీ :** ద్రవ్యోల్బణం విజృంభిస్తున్న నేపథ్యంలో దేశంలో చాలామంది రాబోయే బడ్జెట్‌లో ఆదాయ పన్ను (ఐటీ) కోతల్ని ఆశిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024–25)గాను ఈ నెల 23 (మంగళవారం)న లోక్‌సభలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రకటించనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో జరిగిన ఓ సర్వేలో ఏకంగా 56 శాతం మంది ఆదాయ పన్నుల భారం నుంచి ఉపశమనాన్ని కోరుకుంటున్నట్టు తేలింది. నిజానికి ఇప్పటికే భారతీయ వ్యాపార, పారిశ్రామిక వర్గాలు సైతం ఇదే అంశాన్ని మోదీ సర్కారు దృష్టికి తీసుకెళ్లాయి. మార్కెట్‌లో వినిమయ సామర్థ్యం, కొనుగోలు శక్తి పెరగడానికి పన్ను కోతలు దోహదం చేస్తాయని, జనాల చేతుల్లో మరింత నగదు ఉండేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆర్థిక మంత్రిని కోరాయి.ఈసారి బడ్జెట్‌లో నిరుద్యోగ సమస్య పరిష్కారం దిశగా కూడా అడుగులు వేయాలని 37 శాతం మంది కోరుకుంటుండటం



గమనార్హం. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, వాటిని పెంచడంపై బడ్జెట్ దృష్టిపెడితే బాగుంటుందని ఎకనామిక్ టైమ్స్ ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఈ సర్వేలో అభిప్రాయపడ్డారు. అయితే గత రెండు పర్యాయాలతో పోల్చితే ఈ దఫా కేంద్రంలో మోదీ సర్కారుకు మెజారిటీ తగ్గిన సంగతి విదితమే. మిత్రపక్షాల మద్దతుతో గద్దెనెక్కాల్సి వచ్చింది. దీంతో ఈ బడ్జెట్‌లో ఇతర పార్టీల అభిప్రాయాలనూ బీజేపీ గౌరవించాల్సి వస్తున్నది. కాబట్టి పెద్దగా బడ్జెట్‌పై ఆశలు పెట్టుకోవద్దన్న అంచనాలూ వినిపిస్తున్నాయి. గతంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పన్ను తగ్గింపులకు ఇక ఆస్కారం లేదని చెప్పడం గమనార్హం. ట్యాక్స్‌పేయర్లు తమకు ఏది లాభమో తెలుసుకుని కొత్త, పాత పన్ను విధానాలను ఎంచుకోవాలంటూ సూచించారు.సుంకాలను హేతుబద్ధం చేయాలిబడ్జెట్‌లో కస్టమ్స్ సుంకాలను ప్రభుత్వం హేతుబద్ధం చేయాలని ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) కోరింది. ఇది దేశంలో ఉక్కు, సోలార్ బ్యాటరీ, అల్యూమినియం, లిథియం సెల్స్ తయారీకి ఊతమివ్వగలదని ఐసీసీ అధ్యక్షుడు అమేయ ప్రభు అన్నారు. విదేశాల నుంచి దేశంలోకి దిగుమతి అవుతున్న ఆయా ముడి సరకులపై సుంకాలు భారంగా పరిణమించాయన్నారు.

# చిన్న షేర్లు.. పెద్ద లాభాలు




**న్యూఢిల్లీ :** దేశీయ స్టాక్ మార్కెట్లలో పెద్ద షేర్ల కంటే.. చిన్న షేర్లే ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా మదుపరులకు ఎక్కువగా లాభాలను పంచినవి స్మాల్, మిడ్ స్టాక్సే మరి. జనవరి మొదలు ఈ నెల 16దాకా బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) మిడ్‌క్యాప్ సూచీ 10,984.72 పాయింట్లు లేదా 29.81 శాతం ఎగిసింది. అలాగే స్మాల్‌క్యాప్ సూచీ 11,628.13 పాయింట్లు లేదా 27.24 శాతం ఎగబాకింది. ఇదే సమయంలో లార్జ్‌క్యాప్ ఇండెక్స్‌గా పరిగణించే సెన్సెక్స్ 8,476.29 పాయింట్లు లేదా 11.73 శాతమే పెరిగింది.ఇదీ సంగతీ..మ్యూచువల్ ఫండ్స్, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పీఎంఎస్), ప్రత్యక్ష పెట్టుబడుల ద్వారా మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీల్లోకి పెద్ద ఎత్తున దేశీయ మదుపరుల నుంచి నగదు మొత్తాలు రావడమే ఈ లాభాలకు కారణమని స్టాక్ మార్కెట్ నిపుణులు ఈ ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. పెద్ద షేర్లుండే సెన్సెక్స్ కూడా బాగానే పరుగులు పెట్టిందని, అయితే విదేశీ సంస్థాగత మదుపరుల (ఎఫ్ఐఐ) అమ్మకాలు ప్రభావితం చేశాయని స్వస్తికా ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ ఎండీ సునీల్ న్యాతీ అన్నారు. మంగళవారం బీఎస్ఈ సెన్సెక్స్ రికార్డు స్థాయిలో 80,898.30 వద్ద ముగిసింది. అలాగే మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా మునుపెన్నడూ లేనివిధంగా 48,175.21 వద్ద, 54,617.75 వద్ద నిలిచాయి.ఎల్ఐసీ షేర్లు 79 శాతం వృద్ధిప్రభుత్వ రంగ బీమా దిగ్గజం, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) షేర్ విలువ.. గడిచిన ఏడాది కాలంలో 79 శాతం పుంజుకున్నది. గత ఏడాది జూలై 18న బీఎస్ఈలో రూ.620గా ఉన్న ఎల్ఐసీ షేర్.. మంగళవారం (ఈ జూలై 16) రూ.1,109.15 వద్ద స్థిరపడింది. రూ.489.15 పెరిగినట్టైంది. ప్రత్యర్థి సంస్థలు హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ షేర్లతో పోల్చితే చాలా ఎక్కువగా తమ ఇన్వెస్టర్లకు ఎల్ఐసీ లాభాలను పంచడం విశేషం. ఇక హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ షేర్ విలువ నిరుడు ఇదే సమయంలో రూ.666.55 వద్ద ఉంటే.. ఇప్పుడు రూ.646.55 వద్ద ఉన్నది. రూ.20 తగ్గింది. అలాగే ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ షేర్ విలువ 12 శాతమే పెరిగింది. గత ఏడాది జూలై 18న రూ.582గా ఉన్నది. ప్రస్తుతం రూ.654.10 వద్ద ముగిసింది. మరో ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎస్బీఐ లైఫ్ కూడా ఎల్ఐసీతో చూస్తే వెనుకబడింది. గడిచిన ఏడాది కాలంలో రూ.1,314 నుంచి రూ.1,621.20 వరకే పెరిగింది. ఇన్వెస్టర్లకు 23 శాతం రాబడులనే అందించింది.
కలిసొచ్చిన బుల్ రన్‌వరుస లాభాల్లో స్టాక్ మార్కెట్లు పరుగులు పెట్టడం.. బ్లూచిప్ షేర్లకేగాక, చిన్న–మధ్యతరహా సంస్థల షేర్లకూ కలిసొచ్చిందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అమెరికాసహా, ఎన్నో దేశాల స్టాక్ మార్కెట్లు లాభాల్లో నడుస్తున్నాయంటున్న విశ్లేషకులు.. ఆ ఉత్సాహం భారతీయ స్టాక్ మార్కెట్లలోనూ ఉందంటున్నారు. దీనికితోడు దేశీయ మదుపరుల వద్ద సమృద్ధిగా ఉన్న నగదు నిల్వలు, భారత ఆర్థిక వ్యవస్థకున్న బలమైన మూలాలూ లాభించాయని వారు చెప్తున్నారు. కాగా, ఈ ఏడాది ప్రథమార్ధం (జనవరి–జూన్)లో పెట్టుబడుల ఉపసంహారణలకే పెద్దపీట వేసిన ఎఫ్ఐఐలు.. ద్వితీయార్ధం (జూలై–డిసెంబర్)లో షేర్ల కొనుగోళ్లకు ఆసక్తి కనబరుస్తారన్న అంచనాలున్నాయని నిపుణులు చెప్తుండటం గమనార్హం. దీంతో ఇకపై ఈ ఏడాది సెన్సెక్స్ షేర్లు ఇంకా పుంజుకుంటాయని అంటున్నారు.

# ఈ నెల 23 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

# చర్చకు రానున్న కీలక అంశాలు..!


**హైదరాబాద్ :** ఈ నెల 23వ తేదీ నుంచి తెలంగాణ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి పద్దును ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది.తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 23 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభం కానుంది. ఈ మేరకు నోటిఫికేషన్ జారీ అయింది. ఇప్పటికే అన్ని శాఖల నుంచి నివేదికలు తీసుకున్నట్లు సమాచారం. పార్లమెంట్ ఎన్నికల వేళ నాలుగు నెలల కాలానికి ఓట్ అన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జరగబోయే సమావేశాల్లో పూర్తిస్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు.వారం రోజులుఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు వారం రోజుల పాటు సాగనున్నాయి. ఈ నెల 23న కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్రానికి కేటాయింపులు బట్టి పూర్తిస్థాయి బడ్జెట్ ను సిద్ధం చేయనున్నారు. ఈనెల 25 లేదా 26 న పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టే అవకాశం ఉంది.ఈ బడ్దెట్ సమావేశాల్లో రైతు భరోసా,రైతు రుణమాఫీ వంటి కీలక అంశాలపై వాడీవేడి చర్చ జరిగే అవకాశం ఉంది. రుణమాఫీ నిధులను కూడా విడుదల చేయనున్న నేపథ్యంలో దీనిపై కూడా సభలో చర్చ జరగనుంది. ఇక రైతుభరోసా స్కీమ్ పై సభ్యుల నుంచి పలు




సూచనలను స్వీకరించనుంది. అయితే వానాకాలం సాగు ప్రారంభమైనప్పటికీ పంట పెట్టుబడి సాయం అందించక పోవటంపై ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రైతులకు పంట పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. మంత్రివర్గం ఉప సంఘం ఏర్పాటుతో పాటు రైతు భరోసా నిబంధనలపై శాసనసభలో లోతుగా చర్చ జరిగే అవకాశం ఉంది. ఇక కొత్త ఆర్వోఆర్ చట్టం, తెలంగాణ చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పులపై కూడా ఈ సమావేశాల్లో చర్చకు రానున్నాయి. ప్రభుత్వం వైపు నుంచి పలు కీలక బిల్లలను సభ ముందుకు తీసుకువచ్చే ఛాన్స్ ఉంది. 6 గ్యారెంటీల అమలు,నిరుద్యోగుల ఆందోళన, లా అండ్ ఆర్డర్ అంశాలపై ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు అసెంబ్లీ వేదికగా ప్రశ్నించే అవకాశం ఉండగా అదే స్థాయిలో సమాధానం ఇచ్చేందుకు ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు కూడా సిద్ధమవుతున్నారు.ఇక సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ పై చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటికే గ్రూప్ 1తో పాటు 2, 3 అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సభలో నిరుద్యోగుల అంశంపై హాట్ హాట్ గా చర్చ జరిగే అవకాశం ఉంది,గత అసెంబ్లీ సమావేశాలే హాట్ హాట్ గా సాగిన సంగతి తెలిసిందే. అయితే ఈసారి మరింత చర్చ జరిగే అవకాశం ఉంది. గత సమావేశాల్లో ప్రభుత్వం పలు రంగాలకు సంబంధించి శ్వేతపత్రాలను సభ ముందు ఉంచుంది.
దీనిపై వాడీవేడీగా చర్చ సాగింది.మరోవైపు బీఆర్ఎస్ నుంచి పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. దీంతో సభలో బీఆర్ఎస్ సభ్యుల సంఖ్య కూడా తగ్గింది. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే లోపు గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన పలువురు ఎమ్మెల్యేలతో పాటు మరికొంత మంది హస్తం కండువా కప్పుకునే అవకాశం ఉం దని వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. అదే జరిగితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య మరింతగా పడిపోనుంది. ఈ నేప థ్యంలో సభలోఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనేది ఆసక్తికరంగా మారింది.

# కృష్ణమ్మ పరుగులు...!

# శ్రీశైలం, సాగర్ కు చేరుతున్న వరద నీరు



**హైదరాబాద్ :** కృష్ణా బేసిన్ లో వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహం గురువారం శ్రీశైలంతో పాటు నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వరకు చేరింది. కర్ణాటకతో పాటు ఎగువన ఉన్న రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఫలితంగా కృష్ణా బేసిన్ లో ఉన్న ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఇప్పటికే అల్మట్టి, నారాయాణపూర్ ప్రాజెక్టులకు భారీగా వరద చేరగా. తెలంగాణ, ఏపీ ప్రాంతంలో శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు కూడా వరద నీరు క్రమంగా వచ్చి చేరుతోంది. మీ నగరంలో వాతావరణం తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండిశ్రీశైలం ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతుండటంతో గురువారం 7,898 వేల క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు విడుదల చేశారు. ప్రస్తుతం జూరాల జలాశయం నుంచి 14 వేలకు పైగా క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. శ్రీశైలం ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 7,898వేల క్యూసెక్కుల నీటిని నాగార్జు నసా గర్ కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు, కాగా ప్రస్తుతం ఉంది.

# కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో కుక్కల స్వైర విహారం, 30మందికి గాయాలు



**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో వీదికుక్కలు స్వైరవిహారం చేశాయి. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 30 మందిపై దాడి చేశాయి. నలుగురికి తీవ్ర గాయాలు కాగా వరంగల్ ఎంజీఎంకు తరలించారు.కరీంనగర్‌లో వీధికుక్కల స్వైర విహారంకరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో వీదికుక్కలు స్వైరవిహారం చేశాయి. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 30 మందిపై దాడి చేశాయి. నలుగురికి తీవ్ర గాయాలు కాగా వరంగల్ ఎంజీఎంకు తరలించారు.హుజురాబాద్ పటణంలోని ప్రతాపవాడ, మామిండ్లవాడ, గాంధీనగర్, పద్మనగర్, విద్య నగర్, ఏకలవ్యనగర్ తో పాటు బోర్నపల్లి గ్రామంలో వీధి కుక్కలు ప్రజలపై దాడి చేసి గాయపర్చాయి. దారిలో వెళ్ళే వారిపై ఎగబడి కరవడంతో పలువురికి రక్తగాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే క్షతగాత్రులను హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు.కుక్కకాటు బాధితులు వారి బంధువులతో ఆసుపత్రి కిటకిటలాడింది. గాయపడ్డ వారిలో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎం జి ఎం కు తరలించారు. అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో సరిపోను ఇంజెక్షన్ లు లేకపోవడంతో కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళారు. ఒకే రోజు 30 మందిపై వీది కుక్కలు దాడి చేయడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు.500 కుక్కలను అడవికి పంపిన మున్సిపల్ అధికారులురోజురోజుకు హుజురాబాద్ లో కుక్కల బెడద పెరగడంతో మున్సిపల్ అధికారులు కుక్కలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా కుక్కలను పట్టే వారిని తీసుకువచ్చి ఐదు రోజుల్లో 500 కుక్కలను పట్టి అడవి ప్రాంతానికి తరలించారు. ఒక్కొక్క కుక్కకు మున్సిపల్ నుంచి 300 నుంచి 500 రూపాయల వరకు చెల్లిస్తున్నారు.ఇక కుక్కల బెడద లేదనుకుంటున్న తరుణంలో పలు కాలనీల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేయడంతో అసలు మున్సిపల్ అధికారులు కుక్కలను పెట్టించారా లేదా అనే అనుమానాలు కలుగుతున్నాయి. కాగితాలపై లెక్కలు చూపి మున్సిపల్ డబ్బులు కాజేశారా అనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మునిసిపల్ అధికారులు కాకి లెక్కలు చెప్పకుండా వీధి కుక్కలను సమూలంగా నిర్మూలించి కుక్కల భారీ నుండి ప్రజలను కాపాడాలని జనం కోరుతున్నారు.

# తెలంగాణ డిఎస్సీ2024 పరీక్షలు ప్రారంభం, వాయిదా కోసం హైకోర్టులో పిటిషన్‌పై నేడు విచారణ

**హైదరాబాద్ :** తెలంగాణలో డిఎస్సీ నియామక పరీక్షలు ప్రారంభమయ్యాయి. నిరుద్యోగుల నిరసనలు, ఆందోళనల నడుమ షెడ్యూల్ ప్రకారం పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం మొగ్గు చూపి ంది.తెలంగాణలో డిఎస్సీ 2024 పరీక్షలు ప్రారంభంతెలంగాణ డిఎస్సీ 2024 పరీక్షలుప్రారంభం అయ్యాయి. విద్యార్థులు, నిరుద్యోగుల ఆందోళన నేపథ్యంలో పరీక్షల నిర్వహణపై గత కొద్ది రోజులుగా గందరగోళం నెలకొంది. పరీక్షల్ని వాయిదా వేయాలంటూ కొందరు విద్యా ర్థులు తెలంగాణ హైకోర్టును సైతం ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై నేడు విచారణ జరుగనుంది.

తెలంగాణలో టెట్ నిర్వహణ, డిఎస్సీ ప్రిపరేషన్ వ్యవధి సరిపోవడం లేదంటూ అభ్యర్థులు పరీక్షలు వాయిదా వేయాలంటూ గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని ప్రభుత్వం ఇప్పటికే తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో గురువారం నుంచి డిఎస్సీ పరీక్షలు ప్రారంభం అయ్యాయి.తెలంగాణలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి నిర్వహిస్తున్న డిఎస్సీ పరీక్షలు గురువారం జూలై 18 నుంచి ప్రారంభం అయ్యాయి. ఆన్లైన్‌లో డిఎస్సీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలో 56కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. వీటిలో 26 కేంద్రాలు జంట నగరాల్లో ఉన్నాయి.తెలంగాణ వ్యాప్తంగా 11,062 పోస్టుల భర్తీకి గత ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేయగా దీనికి 2.79 లక్షల దరఖాస్తులు అందాయి. ఆన్లైన్ పరీక్షలు జూలై 18 నుంచి ప్రారంభమై ఆగస్టు 5వ తేదీ వరకు జరుగుతాయి.



తెలంగాణ వ్యాప్తంగా 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. డిఎస్సీ పరీక్షలు రోజుకు రెండు విడతల్లో నిర్వహిస్తారు. పరీక్షా కేంద్రాల వద్దకు ఆలస్యంగా చేరిన వారిని పరీక్ష రాసేందుకు అనుమతించలేదు.జులై 18-ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలుతెలంగాణలో మొత్తం 11,062 టీచర్ల పోస్టుల భర్తీకి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 2,79,966 మంది అభ్యర్థులు అప్లై చేసుకున్నారు. జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు.నిర్ణయించిన తేదీల్లో రోజుకు రెండు షిఫ్టుల చొప్పున పరీక్షలు నిర్వహిస్తారు. ఈసారి ఆన్ లైన్ విధానంలో డీఎస్సీ పరీక్షలు జరగనున్నాయి. ఇప్పటి వరకు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోనివారు పాఠశాల విద్యాశఆఖ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకువచ్చని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తెలిపారు.మొత్తం 11,062 ఉపాధ్యాయ పోస్టుల్లో 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా, 727 భాషా పండితులు, 182 పీఈటీలు, 6,508 ఎస్జీటీలు, స్పెషల్ ఎడ్యుకేషన్ 220 స్కూల్ అసిస్టెంట్లు, 796 ఎస్జీటీ పోస్టులను ఈ నోటిఫికేషన్ లో భర్తీ చేస్తున్నారు.త్వరలో మరో 6వేల పోస్టుల భర్తీకి మరో డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామని ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు తెలంగాణ డిఎస్సీ పరీక్షల్ని వాయిదా వేయాలంటూ 11మంది అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై నేడు విచారణ జరుగనుంది. టెట్ పరీక్షకు, డిఎస్సీకి మధ్య వ్యవధి లేదని పరీక్ష వాయిదా వేయాలంటూ అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరుగుతుంది.తెలంగాణ డిఎస్సీ2024 పరీక్షలు ప్రారంభం, వాయిదా కోసం హైకోర్టులో పిటిషన్‌పై నేడు విచారణ తెలంగాణలో డిఎస్సీ నియామక పరీక్షలు ప్రారంభమయ్యాయి. నిరుద్యోగుల నిరసనలు, ఆందోళనల నడుమ షెడ్యూల్ ప్రకారం పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం మొగ్గు చూపింది.తెలంగాణలో డిఎస్సీ 2024 పరీక్షలు ప్రారంభం తెలంగాణ డిఎస్సీ 2024 పరీక్షలుప్రారంభం అయ్యాయి. విద్యార్థులు, నిరుద్యోగుల ఆందోళన నేపథ్యంలో పరీక్షల నిర్వహణపై గత కొద్ది రోజులుగా గందరగోళం నెలకొంది. పరీక్షల్ని వాయిదా వేయాలంటూ కొందరు విద్యార్థులు తెలంగాణ హైకోర్టును సైతం ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై నేడు విచారణ జరుగనుంది.

# రోజుకో స్పూను బొప్పాయి ఆకుల రసం తాగితే డెంగ్యూతో పాటూ డయాబెటిస్ కూడా అదుపులో



**హైదరాబాద్ :** డెంగ్యూ జ్వరం వచ్చినప్పుడు రోగుల ప్లేట్ లెట్స్ తగ్గిపోతాయి. అటువంటి పరిస్థితిలో బొప్పాయి ఆకుల రసం తాగడం వల్ల రోగి ప్లేట్ లెట్స్ త్వరగా కోలుకుంటారు. బొప్పాయి ఆకుల రసం వల్ల మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.బొప్పాయి ఆకుల రసంబొప్పాయి పండు, బొప్పాయి ఆకులు కూడా ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాలే. వీటిలో ఉండే సహజమైన భేది మందు లక్షణం మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తాయి. బొప్పాయిని ఖాళీ కడుపుతో తినడం వల్ల ప్రేగు కదలిక మెరుగుపడుతుంది. దీని వల్ల మలబద్ధకం సమస్యలు రాకుండా ఉంటాయి. అలాగే పొట్ట ఉబ్బరంతో బాధపడేవారు బొప్పాయి పండును ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతో మంచిది. ఈ పండుతో పాటూ దాని ఆకులు కూడా ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. ఆయుర్వేదంలో బొప్పాయి ఆకులను ఔషధంగా వినియోగిస్తారు.బొప్పాయి ఆకుల రసంతో ఉపయోగాలు

బొప్పాయి ఆకుల్లో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్, ఫోలేట్, పొటాషియం, విటమిన్-ఎ, విటమిన్-సి పుష్కలంగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉండే బొప్పాయి ఆకుల రసాన్ని తాగడం వల్ల బ్లడ్ షుగర్ కంట్రోల్ లో ఉంటుంది, జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది. అంతే కాదు డెంగ్యూ జ్వరం వచ్చినప్పుడు పేషెంట్ల ప్లేట్ లెట్స్ పడిపోతాయి. ఇలాంటి పరిస్థితుల్లో బొప్పాయి ఆకుల రసం తాగడం వల్ల రోగి ప్లేట్ లెట్స్ పెరిగి త్వరగా కోలుకునే అవకాశం ఉంది.బొప్పాయి ఆకుల్లో విటమిన్ సి వంటి పోషకాలతో పాటు ఇమ్యునో మోడ్యులేటరీ ప్రభావాలను కూడా కలిగి ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని బలంగా ఉంచడంలో సహాయపడుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బొప్పాయి ఆకులలో ఫ్లేవనాయిడ్లు, ఆల్కలాయిడ్లతో సహా అనేక యాంటీవైరల్ లక్షణాలు వీటిలో ఉన్నాయి. ఇవి శరీరానికి వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి.బొప్పాయి ఆకుల్లో పాపైన్, ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి, ఇవి జీర్ణక్రియను సక్రమంగా ఉంచడం ద్వారా గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను తొలగించడంలో సహాయ పడుతుంది. ఫైబర్ ప్రేగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే పాపైన్ ప్రోటీన్ విచ్ఛిన్నానికి సహాయం డుతుంది.బొప్పాయి ఆకుల రసంలో ఉండే విటమిన్ ఎ, సి, ఇ రోగనిరోధక శక్తిని పెంచడానికి పనిచేస్తాయి. ఈ ఆకుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడం ద్వారా రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. మధుమేహం అదుపులోబొప్పాయి ఆకుల రసాన్ని రోజుకో స్పూను తాగడం వల్ల మధుమేహాన్ని నియంత్రించవచ్చు. ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలను రక్షించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయ పడతాయి. కాబట్టి డయాబెటిస్ తో బాధపడుతున్నవారు ప్రతిరోజూ ఉదయం ఒక స్పూను బొప్పాయి ఆకులరసాన్ని తాగడం అలవాటు చేసుకోవాలి.

# బేసిక్ పే రూ.15 వేల నుంచి రూ.25 వేలకు.. బడ్జెట్‌లో ప్రకటించే ఛాన్స్!

**హైదరాబాద్ :** బడ్జెట్ ప్రవేశపెట్టే రోజు దగ్గరకు వచ్చేసింది. ఈసారి బడ్జెట్‌పై భారీగా అంచనాలు ఉన్నాయి. అయితే మూల వేతనం పెరిగే అవకాశం ఉందని కొందరు అంటున్నారు.బేసిక్ శాలరీ పెరిగే అవకాశంఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్)కు కంట్రిబ్యూషన్లకు కనీస మూల వేతన పరిమితిని కేంద్ర ప్రభుత్వం పెంచే అవకాశం ఉంది. రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచుకోవచ్చు. కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ తన ప్రతిపాదనను సిద్ధం చేసింది. ఈ నెల



23న ప్రవేశపెట్టే బడ్జెట్ లో ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు.ఉద్యోగుల సామాజిక భద్రతను పెంచేందుకు పదేళ్ల తర్వాత నిబంధనలను సవరించేందుకు మంత్రిత్వ శాఖ సిద్ధమవుతున్నట్లు సమాచారం. గతంలో 2014 సెప్టెంబర్ 1న వేతన పరిమితిని రూ.6,500 నుంచి రూ.15,000కు పెంచారు. అయితే దీనికి భిన్నంగా ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ)లో వేతన పరిమితి అంతకంటే ఎక్కువగా ఉంది.

## ప్రకాశం జిల్లాలో రిమాండ్ ఖైదీ పరారీ.. విస్తృతంగా పోలీసుల గాలింపు



**అమరావతి :** గంజాయి రవాణా కేసులో పట్టుబడి రిమాండ్‌లో ఉన్న ఖైదీ పోలీసుల కళు గప్పి పారిపోయినఘటన ప్రకాశం జిల్లాలో చోటు చేసుకుంది. గుత్తి మండలం పి. కొత్తపల్లికి చెందిన నరేష్ అనే నిందితుడు గంజాయి రవాణా చేస్తుండగా ఇటీవల పోలీసు లకు పట్టుబడ్డాడు.అతడిపై కేసు నమోదు చేసిన పోలీసులు కోర్టు ప్రవేశపెట్టగా కోర్టు రిమాండ్ విధించింది. అతడిని గురువారం విశాఖ నుంచి అనంతపురానికి రైలులో తరలిస్తుండా ప్రకాశం జిల్లా మార్కాపురం వద్ద పోలీసుల కళ్లుగప్పి పారిపోయాడు. తప్పించుకున్న ఖైదీ నరేష్ కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు ప్రారంభించారు.

## ఆర్థిక ఇబ్బందులతో మరో ఆటో డ్రైవర్ ఆత్మహత్య



**హైదరాబాద్ :** కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే తీసుకొచ్చిన మహిళలకు ఉచిత బస్సు స్కీం ఆటో డ్రైవర్లపాలిట శాపంగా మారింది. గిరాకీలేక.. బతుకుదారి కనిపించక ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకుపాల్పడుతుండటంతో వారి కుటుంబాలు రోడ్డునపడు తున్నా యి. చేసిన అప్పులు కట్టలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. తాజాగా నిజామాబాద్ జిల్లాలో మరో ఆటో డ్రైవర్ మృతి చెందాడు.వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా నవీపేట మండలంలోని అబ్బాపూర్ తండాకు చెందిన నేనావత్ వినోద్ (27) అనే ఆటోడ్రైవర్ ఫైనాన్స్ ద్వారా ఆటోను కొనుగోలు చేశాడు. దీంతో ఫైనాన్స్ చెల్లించకపోవడంతో అప్పు ఇచ్చిన ఫైనాన్స్ వారు ఆటోను తీసుకెళ్లారు. దీంతో ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడి.. పురుగుల మందును సేవించి చికిత్సపొందుతూ మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వినోద్ మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## శరద్ పవార్ శిబిరంలో చేరుతున్న ఎన్సీపీ నేతలు.. పూణె నేతలలో అజిత్ పవార్ భేటీ



**ముంబై:** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) చీఫ్ అజిత్ పవార్ వర్గం నేతలు శరద్ పవార్ శిబిరంలో చేరుతున్నారు. ఈ పరిణామాలపై అజిత్ పవార్ ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో పూణెలోని పింప్రి చించ్‌వాడ్ ఎన్సీపీ నేతలతో గురువారం ఆయన సమావేశమయ్యారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ నేతలు చేజారకుండా బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు.కాగా, పింప్రి చించ్‌వాడ్ యూనిట్ చీఫ్ అజిత్ గవానే, సీనియర్ ఎన్సీపీ నేతలు రాహుల్ భోసలే, పంకజ్ భలేకర్, యశ్ సానే మంగళవారం పార్టీకి రాజీనామా చేశారు. అలాగే 25 మంది కార్పొరేటర్లు ఎన్సీపీని వీడారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్‌చంద్ర పవార్)లో వారంతా చేరారు.మరోవైపు మహారాష్ట్ర మంత్రి, సీనియర్ ఎన్సీపీ నేత ఛగన్ భుజ్‌బల్ కూడా అజిత్ పవార్‌ను వీడనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల శరద్ పవార్‌ను ఆయన ఇంట్లో కలిశారు. మహా వికాస్ అఘాడిలో భాగమైన శివసేన (యూబీటీ) నేతతో కూడా గత నెలలో ఆయన సమావేశమయ్యారు. అలాగే మరికొందరు ఎన్సీపీ ఎమ్మెల్యేలు కూడా శరద్ పవర్ శిబిరానికి తిరిగి వచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తున్నది.

## జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ యాదగిరిపై బదిలీ వేటు



**హైదరాబాద్ :** లారీ డ్రైవర్‌ను దుర్భాషలాడిన జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ యాదగిరిపై బదిలీ వేటు పడింది. ఎస్ఐ యాదగిరిపై క్రమశిక్షణా చర్యలు తీసుకు న్నట్లు అధికారులు వెల్లడించారు. ఎస్ఐ యాదగిరిని జీడిమెట్ల నుంచి బదిలీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు నిరంతరం సేవ చేయడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో పోలీసుల వ్యవహారశైలిపై డీజీపీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించిన విషయం తెలిసిందే. వినరాని భాషలో సాధారణ పౌరుడిని పోలీస్ సిబ్బంది దుర్భాషలాడటంపై కేటీఆర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు గండి మైసమ్మ ఆలయం సమీపంలో ట్రాఫిక్ పోలీసులు ఓ వాహనదారుడిపై చేయిచేసుకుని, దుర్భాషలాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందింస్తూ.. ఇది పోలీస్ శాఖకు, డీజీపీకి అంగీకారయోగ్యమైన భాషనా అని ప్రశ్నించారు. పోలీసులు, ప్రభుత్వ అధికారులకు ప్రజలే జీతాలు చెల్లిస్తున్నారని గుర్తుంచుకోవాలని సూచించారు.ఈమధ్యకాలంలో ప్రజలతో పోలీసులు ప్రవర్తిస్తున్న తీరు అనేకసార్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పదుల సంఖ్యలో సోషల్ మీడియాలో వీడియోలు వస్తున్నా పోలీసులు స్పందించడం లేదని చెప్పారు. ప్రజలతో వ్యవహరించే విషయంలో పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక కేటీఆర్ ట్వీట్‌పై తెలంగాణ పోలీసులు స్పందించారు. ఎస్ఐ యాదగిరిపై బదిలీ వేటు వేసినట్లు, ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**తిరుమల :**కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గురువారం తెల్లవారుజామున తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రి రాక సందర్భంగా టీటీడీ జెఈవో వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి గర్భగుడి వద్దకు తీసుకెళ్లారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఆయనకు వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం జేఈవో శ్రీవారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు.తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారి దర్శనం కోసం 31 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు పేర్కొన్నారు. నిన్న స్వామివారిని 69,029 మంది భక్తులు దర్శించుకోగా 28,547 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 2.90 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు.

# ప్రాణం తీసిన చేపల వేట

## పిడుగుపడి ఇద్దరు యువకులు మృతి



**హైదరాబాద్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. చేపల వేటకు వెళ్లి పిడుగు పడి ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులు దమ్మపేట మండలం జమేదార్ బంజర్ గ్రామ చెరువులో చేపలు పడుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. యువకుల మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా,రాష్ట్రంలోని పలు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ వర్షం కురిసింది. భద్రాచలంలోనిచర్ల వద్ద రహదారి పైకి నీరు చేరడంతో రాకపోలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల ఈదురు గాలుల కు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. విద్యుత్ సరఫరా స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు జలమ యమయ్యాయి. ప్రధాన రహదారిపై పైకి మూడు అడుగుల మేర వర్షం నీరు చేరడటంతో చర్ల, దుమ్ము గూడెం మండలాల ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో మరో మూడు రోజులు భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షాలు పడే సమసమయ్యంలో చెట్ల కింద ఉండకూడదని, అవసరమైతే తప్పా బయటకు వెళ్లొద్దన్నారు.

# గోండాలో ఘోర రైలు ప్రమాదం..

## బోల్తాపడ్డ రైలు 12 కోచ్‌లు..!



**ఉత్తరప్రదేశ్ :**ఉత్తరప్రదేశ్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. గోండా జిల్లాలో గోండా-మాంకాపూర్ రైల్వే సెక్షన్ మధ్య చండీగఢ్-డిబ్రూగఢ్ (15904) ఎక్స్‌ప్రెస్ రైలు 14 కోచ్‌లు పట్టాలు తప్పాయి. సమాచారం అందు కున్న అధికారులు సంఘ టనా స్థలానికి చేరు కొని సహాయక చర్యలు చేప ట్టారు. రైలు ఛండీగఢ్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్తున్నది. మోతిగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పికౌరా గ్రామ సమీపంలో ఘటన చోటు చేసు కున్నది. మొదట రెండుకోచ్‌లు పట్టాలు తప్పాయి. ఆ తర్వాత మరో 12 కోచ్‌లు బోల్తాపడ్డాయి. ప్రమాదంలో ఇప్పటి వరకు 17 మంది వరకు గాయపడ్డట్లు సమాచారం. ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్య లు వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు తగు చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు.

# అదిలాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌పై

## నెగ్గిన అవిశ్వాసం




**హైదరాబాద్ :** అదిలాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో వైస్ చైర్మన్ జహీర్ రంజాన్ తన పదవి కోల్పోయారు. మున్సిపా లిటీలో 49 మంది సభ్యులు ఉండగా అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 34 మంది సభ్యులు ఓటు వేశారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌కి వ్యతిరేకంగా సొంత పార్టీ కౌన్సిలర్లు ఓటు వేయడం విశేషం. వైస్ చైర్మన్ జహీర్ రంజాని(కాంగ్రెస్)కి వ్యతిరేకంగా అన్ని పార్టీల కౌన్సిలర్లు ఒక్కటయ్యారు.వైస్ చైర్మన్ పై బీఆర్ఎస్ పార్టీ పెట్టిన అవిశ్వాస తీర్మానానికి అన్ని పార్టీల కౌన్సిలర్లు మద్దతు తెలిపడంతో జహీర్ తన పదవిని కోల్పోవాల్సి వచ్చింది. కాగా, ఆదిలాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానాని కి బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం సభ్యులు సైతం మద్దతు తెలిపారని, కాంగ్రెస్ పార్టీలో చేరిన వైస్ చైర్మన్‌ను అందరి సహకారంతో పదవి నుంచి దించినట్లు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తెలిపారు.

# తెలంగాణ అత్యంత భారీ వర్షాలు..

## ఈ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

**హైదరాబాద్ :**తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ పేర్కొంది. ఈ మేరకు మూడురోజుల పాటు పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. పశ్చిమ మధ్య ఆనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లో ఉన్న అల్పపీడనం సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని తెలిపింది. అలాగే, వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడిందని.. రాబోయే రెండుమూడు రోజుల్లో బలపడి వాయువ దిశగా ఒడిశా తీరం వైపు కదిలే అవకాశం ఉందని పేర్కొంది. ఇక



తెలంగాణలో గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. కరీంనగర్ పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ,

జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. శుక్రవారం నుంచి శనివారం వరకు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ అయ్యింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, హన్మకొండ, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది .

# పాత పేపర్లను పడేయకుండా ఇలా అందమైన వస్తువులుగా మార్చండి, వీటిని చేయడం చాలా సులువు

**హైదరాబాద్ :** ఎన్నో ఇళ్లల్లో పాత వార్తాపత్రికలు ఉంటాయి. ఒకసారి చదివి పడేసే పేపర్లు ఇంట్లో ఒక మూలన పేరుకుపోతాయి. వాటిని బయట పడేసే కన్నా వాటిని అందమైన రూపాలుగా మారిపోతాయి. వీటిని చేయడం చాలా సులువు.పాత పేపర్లతో అందమైన వస్తువులుదాదాపు ప్రతి ఇంటిలో వార్తాపత్రికలు ఉంటాయి. ఒక్కసారి చదివాక వాటిని పక్కన పడేస్తారు. అలా ఇంట్లో కుప్పల కొద్దీ పాత పేపర్లు పేరుకుపోతాయి. తాజా వార్తాపత్రిక ప్రజలకు ఎంత ముఖ్యమో, వార్తాపత్రిక పాతది అయ్యే కొద్దీ దాని విలువ తగ్గుతుంది. పాత వార్తాపత్రికలు ఇంటి మూలన పడి చెత్తగా మారి ఆ తర్వాత వ్యర్థాలుగా అమ్మడం మొదలవుతుంది. మీ ఇంట్లోని వార్తాపత్రికలతో సృజనాత్మకంగా వస్తువులను తయారుచేయవచ్చు.ఫోటో ఫ్రేమ్ తయారీఇంటి గోడలను అలంకరించడానికి ఖరీదైన ఫోటో ఫ్రేమ్ లను కొంటాము. నిజానికి ఇంట్లో ఉన్న పాత న్యూస్ పేపర్లతోనే అందమైన ఫోటో ఫ్రేమ్స్ తయారు చేసుకోవచ్చు. దీన్ని తయారు చేయడానికి, మొదట అనేక వార్తాపత్రికలను తీసుకుని అన్నింటినీ చతురస్రాకారంలో కట్ చేసుకోవాలి. ఇప్పుడు ఒక చతురస్రాకార కాగితాన్ని తీసుకొని పెన్నుకు చుట్టి నిలువుగా మార్చుకోవాలి. ఫోటోలో కనిపించినట్టు అన్నింటినీ స్ట్రాల ఆకారంలో తయారుచేసుకుని పక్కనపెట్టుకోవాలి. ఒక కార్డ్



బోర్డ్ వీటిని నిలువుగా అతికించుకోవాలి. వాటిని కావాలంటే రంగులు చల్లుకోవచ్చు. ఆ ఫ్రేమ్ అంచులపై రెండో పొరలా పేపర్ స్ట్రాలను అతికించాలి. మధ్యలో ఫోటో పెట్టుకోవాలి. అంతే అందమైన ఫోటో ఫ్రేమ్ రెడీ అవుతుంది.

టీ కోస్టర్ తయారీటీ కోస్టర్ అంటే టీ కప్పులు పెట్టుకునే ప్లేటు లాంటిది. దీన్ని పాత వార్తాపత్రికలతో చాలా అందంగా తయారుచేసుకోవచ్చు. దీని కోసం కూడా ముందుగా చెప్పినప్పుడు పేపర్ స్ట్రాలను తయారుచేసి పెట్టుకోవాలి. ఒక పేపర్ స్ట్రా తీసుకుని గుండ్రంగా చుట్టుకోవాలి. దాని చుట్టు ఫెవికాల్ రాసి మరొక స్ట్రాను చుట్టాలి. ఇలా మీకు ప్లేటు ఆకారం వచ్చే వరకు చుట్టుకోవాలి. మీకు ఏ సైజులో వరకు కావాలో అంతవరకు ఈ స్ట్రాలను చుట్టుకుంటూ రావాలి. చివర్లో ఫెవికాల్ అతికించి ఆరబెట్టాలి. దీనికి మీకు నచ్చిన రంగులను వేసుకోవచ్చు.గిన్నె తయారీపాత వార్తాపత్రికల సాయంతో అందమైన గిన్నెలను తయారుచేయవచ్చు. దీనికి మీరు చేయాల్సిందల్లా పాతా వార్తాపత్రికలను చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించుకోవాలి. వాటిని ఒక గిన్నెలో వేసి తగినంత నీళ్లు వేసి నానబెట్టాలి. అవి పూర్తిగా ముద్దలా అవ్వాలంటే ఒకరోజంతా అలా వదిలేయాలి. తరువాత చేత్తోనే ముద్దలా కలుపుకోవాలి. ఇప్పుడు ఒక గిన్నెలో మైదా పిండి లేదా గోధుమపిండి వేసి గట్టి చపాతీ పిండిలా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో ముందుగా నీటిలో నానబెట్టిన ముద్ద చేసిన పేపర్ పేస్టును వేసి బాగా కలపాలి. ఇప్పుడు మీరు ఏ ఆకారంలో గిన్నె కావాలనుకుంటారో ఆ గిన్నెను ఎంచుకోండి. దాన్ని బోర్లా పెట్టి ఒక సన్నని కవర్ పెట్టాలి. ఆ కవర్ పై గోధుమ పిండి పేపర్ ముద్ద కలిపిన మిశ్రమాన్ని చేత్తోనే మెత్తాలి. గిన్నె ఆకారంలో చక్కగా అద్దాక పూర్తిగా ఎండిపోయేదాకా వదిలేయాలి. కనీసం రెండు రోజుల పాటూ అలా వదిలేయాలి. ఇప్పుడు మెల్లగా ఆ గిన్నెను విడదీయాలి. అంతే అందమైన పేపర్ గిన్నె రెడీ అవుతుంది. దీన్ని డ్రాయింగ్ రూమ్ లో అందంగా పెట్టుకోవచ్చు. దీనిలో పువ్వులు, పండ్లు వంటివి పెట్టుకోవచ్చు.

# భారతీయ మహిళల్లో పెరిగిపోతున్న గర్భాశయ క్యాన్సర్

## ఇది ఎందుకు వస్తుంది? దీని లక్షణాలేమిటి?

**హైదరాబాద్ :**భారతీయ స్త్రీలలో గర్భాశయ క్యాన్సర్ కేసులు పెరిగిపోతున్నాయి. దీన్నే ఎండోమెట్రియల్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారు. దీని లక్షణాలు ప్రతి మహిళా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.గర్భాశయ క్యాన్సర్ప్రపంచంలో మహిళలకు వస్తున్న క్యాన్సర్లలో గర్భాశయ క్యాన్సర్ ఒకటి. దీన్ని ఎండోమెట్రియల్ క్యాన్సర్ ఒకటి. ఇది గర్భాశయాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే క్యాన్సర్. గర్భాశయంలో అసాధారణంగా కణాలు పెరిగి కణితిలాగా మారుతాయి. అదే క్యాన్సర్ గా మారుతుంది. ప్రతి మహిళ గర్భాశయ క్యాన్సర్ గురించి అవగాహన పెంచుకోవాలి. దీని లక్షణాలను తెలుసుకుంటే ప్రాథమిక దశలోనే దీన్ని గుర్తించి చికిత్స తీసుకుంటే ప్రాణాంతకంగా మారకుండా జాగ్రత్త పడవచ్చు.


గర్భాశయ క్యాన్సర్ అనేది హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వల్ల వచ్చే అవకాశం ఎక్కువ. ఇది లైంగిక సంబంధం ద్వారా వ్యాప్తి చెందే అత్యంత సాధారణ వైరస్. భారతీయ మహిళల్లో, గర్భాశయ క్యాన్సర్ అత్యంత సాధారణ రకాల క్యాన్సర్లలో ఒకటిగా మారిపోయింది. సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కనవ్ కుమార్ హిందూస్తాన్ టైమ్స్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో,



"గర్భాశయ క్యాన్సర్ భారతీయ మహిళల్లో రెండో అత్యంత సాధారణ క్యాన్సర్. ఏటా దీని బారిన పడుతున్న మహిళల సంఖ్య పెరిగిపోతోంది. 53 మంది భారతీయ మహిళల్లో ఒకరికి గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశం అధికంగా ఉంది. కానీ భారతీయ మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ ఎందుకు ఎక్కువగా వస్తోందో ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి' అని చెబుతున్నారు.గర్భాశయ క్యాన్సర్ లక్షణాలుగర్భాశయ క్యాన్సర్ కేవలం మహిళలకు మాత్రమే వచ్చే క్యాన్సర్. ఎందుకంటే వీరికి మాత్రం గర్భాశయం ఉంటుంది. దీని లక్షణాలు ప్రతి మహిళా తెలుసుకోవాలి. పీరియడ్స్ సమయంలో కాకుండా సాధారణ సమయంలో కూడా అప్పుడప్పుడు రక్తస్రావం అవుతుంటే తేలికగా తీసుకోకండి. మూత్ర విసర్జన చేశాక, సెక్స్ లో పాల్గొన్న తరువాత నొప్పి వస్తున్నా కూడా వైద్యులను సంప్రదించాలి. యోని నుంచి రక్తంలో కూడిన నీరు లాంటి పదార్థం వస్తున్నా, మెనోపాజ్ వచ్చాక కూడా రక్తస్రావం జరుగుతున్నా, కటి భాగంలో విపరీతంగా నొప్పి వస్తున్నా వైద్యులను సంప్రదించి గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.గర్భాశయ క్యాన్సర్ చికిత్సగర్భాశయ క్యాన్సర్ విషయంలో, శస్త్రచికిత్స కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో గర్భాశయం, అండాశయాలు, గర్భాశయంలోని కణితులు వంటివి తొలగించడం జరుగుతుంది. రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ వంటివి కూడా చేస్తారు. ఇంటెన్సిటీ మాడ్యులేటెడ్ రేడియేట్ థెరపీ ఇమేజ్ గైడెడ్ రేడియేషన్ థెరపీ (%×+=%) వంటి థెరపీలను కూడా అందిస్తారు. ఏది ఏమైనా గర్భాశయ క్యాన్సర్ మహిళల పునరుత్పత్తి వ్యవస్థ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. యువతుల్లో ఈ క్యాన్సర్ వస్తే పిల్లలు పుట్టే అవకాశం కూడా తగ్గిపోతుంది.గర్భాశయ క్యాన్సర్ ఎందుకు వస్తుంది?గర్భాశయ క్యాన్సర్ ఎప్పుడైనా రావచ్చు. ఇది రావడానికి కారణాలు కూడా ఎక్కువే. %ణచీూ% కణాలు మ్యుటేషన్ చెందినప్పుడు కూడా ఈ క్యాన్సర్ వచ్చే అవకాశం పెరిగిపోతుంది. ఒకరి కన్నా ఎక్కువ వ్యక్తులతో లైంగిక సంబంధం పెట్టుకున్నా కూడా హ్యూమన్ పాపిలోమా వైరస్ సోకి ఈ క్యాన్సర్ వచ్చే అవకాశం సోకుతుంది. లైంగికంగా సోకే అంటు వ్యాధులైన క్లామిడియా,

సిఫిలిస్, గోనేరియా , ఎ యిడ్స్ వంటి వ్యాధుల వల్ల కూడా గర్భాశయ క్యాన్సర్ వస్తు ంది. రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్నవారిలో ఈ క్యా న్సర్ వచచే అవకాశం పెరుగుతుంది. స్మోకింగ్ అలవాటు ఉన్న వారిలో కూడా గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశం పెరిగిపోతుంది.

# పాలిచ్చే తల్లులు తీపి ఎక్కువ తింటే పిల్లలకు షుగర్ వస్తుందా?



**హైదరాబాద్ :**ప్రెగ్నెన్సీ సమయం నుంచి పాలిచ్చే దాకా తల్లీ తీసుకునే ఆహారం ప్రభావం శిశువు మీద ఉంటుందట. అదెలాగో తెల్సుకోండి.శిశువు ఆరోగ్యం మీద తల్లి పోషకాహార ప్రభావం శిశువు గర్భంలో ఉన్నప్పటి నుంచి ప్రసవించిన తర్వాత కూడా తల్లి తినే ఆహారం ప్రభావం శిశువు మీద ఉంటుంది. హెచ్‌టీ లైఫ్‌స్టైల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో గైనకాలజిస్టు డాక్టర్ నీతిక ఈ విషయాల్ని పంచుకున్నారు.ప్రెగ్నెన్సీ నుంచి సమతుల ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఏం తినాలి, ఏం తినకూడదు? ఎంత తినాలి? ఎలాంటి సప్లిమెంట్లు తీసుకోవాలి ? అనే విషయాల మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కడుపుతో ఉన్నవాళు ,, కొత్తగా తల్లయిన వాళ్లు ఆహారానికి సంబంధించి పూర్తి మెలకువలు తెల్సుకోవడానికి వైద్యులను సంప్రదించాలి. వీటి ప్రభావం పిల్లల మీద ఎలా ఉంటుందోనని డాక్టర్ వివరించారు.కడుపుతో ఉన్నప్పుడు ఆహారం:ప్రెగ్నెన్సీ సమయంలో పోషకాహారం లేని ఆహారం తీసుకుంటే దాని ప్రభావం శిశువు మీద పడుతుంది. ఐరన్, ఐయోడిన్, ఫోలేట్, జింక్, క్యాల్షియం లాంటివి ఆహారంలో తప్పకుండా ఉండాల్సిన పోషకాలు. వాటి లేమి వల్ల ప్రి ఎక్లాంప్సియా, ఎదుగుదలలో ఆలస్యం అవ్వడం, కాగ్నిటివ్ సమస్యలు, శిశువు మరణించి పుట్టడం లాంటి తీవ్రమైన సమస్యలు రావచ్చు.

గర్భదారణ సమయంలో పోషకాలు సరిగ్గా తీసుకోవాలి. తల్లితో పాటూ కడుపులో ఉన్న శిశువుకు సరిపడా రెట్టింపు పోషకాహారం తీసుకోవాలి. క్యాల్షియం, విటమిన్ డి, ఫోలేట్, ఐరన్, ఒమేగా 3, జింక్ లాంటి పోషకాలుండాలి. వీటి లోపం వల్ల పిల్లల కాగ్నిటివ్ ప్రవర్తనా తీరు మెరుగుపడదు. అలాగే ఎలర్జీలు, దీర్ఘకాలిక వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంటుంది.తల్లి ఇలాంటి ఆహారం తింటే..:తల్లి గనక ఎక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారాలు, షుగర్ ఎక్కువున్న ఆహారాలు తీసుకుంటే శిశువుకు ఊబకాయం, టైప్ 2 డయాబెటిస్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే తల్లి తప్పకుండా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ముఖ్యం.పాలిచ్చే సమయంలో:పాలిచ్చే తల్లులు తీసుకునే ఆహారం ప్రభావం కూడా పిల్లల మీద ఉంటుంది. అది పాల నాణ్యతను మారుస్తుంది.

# తిరుమలలో ఆహార భద్రత నిబంధనలను

## ఉల్లంఘించే హోటళ్లపై కఠిన చర్యలు



**తిరుమల :** తిరుమల వచ్చే యాత్రికుల ఆరోగ్య భద్రతకు టీటీడీ పెద్దపీట వేస్తోందని ఈవో జె. శ్యామలరావు వెల్లడించారు. తిరుమలలోని కౌస్తుభం విశ్రాంతి భవనం సమీపంలో ఉన్న బాలాజీ భవన్ హోటల్‌ను ఫుడ్ సేఫ్టీ విభాగం (ఎఫ్ఎస్‌డి) అధికారుల బృందంతో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఈవో, ఎఫ్ఎస్‌డీ డైరెక్టర్ పూర్ణచంద్రరావుతో కలిసి హోటల్ తయారు చేస్తున్న ఆహార పదార్థాలు, ముడి సరుకుల నిల్వ, శుభ్రపరచడం తదితర పద్ధతులను పరిశీలించారు. బంగాళదుంపలు, కాలీఫ్లవర్, కొన్ని కిరాణా సామగ్రితో సహా కూరగాయలుకుళ్లి పోయినట్లు వారు గుర్తించారు. పరిశుభ్రత, పారిశుద్ధ్య చర్యలు కూడా నాసిరకంగా ఉన్నాయని తెలిపారు. యాత్రికుల ఫిర్యాదు మేరకు హోటల్‌ను తనిఖీలు చేశామని చెప్పారు.హోటల్ నిర్వాహకులు ఆహార భద్రతా నిబంధనలను పాటించడం లేదని, అపరిశుభ్రత పరిస్థితుల మధ్య హోటల్‌లో ఆహార పదార్థాలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. తిరుమలలోని హోటల్ లు పరిశుభ్రమైన మరియు రుచికరమైన ఆహార ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో, భవిష్యత్తులో ఇలాంటి దాడులు మరిన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు. హోటల్‌లోని తినుబండారాల తయారీలో నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మొబైల్ ల్యాబ్ ప్రారంభంఅనంతరం ఎఫ్ఎస్‌డీ డైరెక్టర్‌తో కలిసి ఈవో మొబైల్ ల్యాబ్ , "ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్"ను ప్రారంభించారు.

# అబద్ధాల ప్రచారంలో ఆరితేరారు !

పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. ఎమ్మెల్యేలు పార్టీని వీడిపోతున్నా..కట్టడి చేసుకోలేని వారు.. మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది.అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తోంది. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత మన కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయిం చింది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. ఏడు నెలలకే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే..కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్నారు. ఉన్న ఎమ్మెల్యేలు జారుకుంటు న్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్ల అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. కానీ సుప్రీం సుతిమెత్తగా మొట్టికాయలు వేసిందనే చెప్పాలి. విచారణ కమిషన్ జడ్జిని మార్చండి అని చెప్పిందే తప్ప..విచారణ ఆపమని చెప్పలేదు. దీనికి కూడా సుప్రీం తమకే అనుకూలంగా చెప్పిందని కెటిఆర్ తదితరులు జబ్బలు చర్చుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమంటున్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. అయినా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని భరోసా ఇస్తోంది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఆగస్టు 15 గడువు కంటే ముందే ఏకకాలంలో రుణమాఫీ చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు మొదలు పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందులో రుణాలు ఉన్న రైతుల ఖాతా సంఖ్య 70లక్షలే. ఇంకా దాదాపు 6.36 లక్షల మంది రైతులకు రుణాలు ఉన్నా రేషన్ కార్డులు లేవు. వారందరినీ కూడా దృష్టిలో ఉంచుకుని రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. ఆ లబ్ది కూడా అరకొర రైతులకే లబ్ది చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. రాష్ట్ర ప్రభుత్వమైనా ఆదుకుందా అంటే అదీ లేదు. ఏనాడూ బీఆర్ఎస్ నాయకులు రైతుల పొలాలను పరిశీలించిన పాపాన పోలేదు. రైతులు ఏం పంట వేయాలో తామే చెబుతామని, రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తామంటూ నష్టాల ఊబిలోకి దించారు. రబీలో పంట వేసుకోవాలా వద్దా, వేస్తే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందా లేదా అన్న సంశయంతో చాలా మంది రైతులు వ్యవసాయానికి దూరం అయ్యారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది. ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని నడిసంద్రంలో వదిలేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో భయపెట్టిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. భారీ లెక్కలతో పబ్బం గడిపారే తప్ప ఏనాడూ రాష్ట్ర ప్రయోజనాలకు, రైతుల అభివృద్ధికి పాటుపడలేదు. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబ సభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేసుకుంటూ..ఇచ్చిన హామీలను అమలు చేసేలా కాంగ్రెస్ నడుం బిగించింది. రైతురుణమాఫీ అమలు కోసం నిద్రలేని రాత్రులు గడిపామని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యల్లో చిత్తశుద్ది ఉంది. ఎందుకంటే ఈ హామీ అమలు కోసం వారు నానా తంటాలు పడ్డారు. అధికారంలోకి వచ్చిన నాటినుంచీ రాష్ట్ర పురోగాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రైతులను ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు పక్కా ప్రణాళికలను రూపొందిస్తోంది.

# రైతు రుణమాఫీతో సమర్థత చాటుకున్న రేవంత్

## - హామీలను గట్టెక్కించే యత్నంలో ఆచితూచి అడుగు

## - కెసిఆర్ ప్రభుత్వంతో పోలిస్తే ..సత్తా చాటుకునే నేతగా గుర్తింపు




**హైదరాబాద్,జూలై18:** ఏడు నెలలైనా రుణమాఫీ చేయలేదని బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెట్టారు. ఇంకెప్పుడు అన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు ప్రకటన రావడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమర్వలకు దిగుతున్నారు. మార్గదర్శకాలు సరిగా లేవని, అందరు రైతులకు అందడం లేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్ధమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి. సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కానీ విపక్షమంటే విమర్శించడం అన్న పద్దతిలో బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. అయినా రేవంత్ రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. నిధులు లభ్యం కావడంతో ముందుగానే లక్ష రుణమాఫీ చేసేస్తున్నారు. గురువారం సాయంత్రం రైతుల ఖాతాల్లో రూ. లక్ష వరకూ జమ అవుతాయి. గురువారం ఏడు వేల కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. నెలాఖరున లక్షన్నర లోపు.. వచ్చే ఆగస్టు పదిహేనులోపు రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తామని ప్రకటించారు. గతంలో రుణమాఫీని ఎప్పుడు, ఎలా చేస్తారో చెప్పలేని వారు ఇప్పుడు విమర్శలు, అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

నిధుల సమీకరణపై స్పష్టమైన లక్ష్యంతో ఉండటంతో పూర్తి చేయడం పెద్ద కష్టం కాదని భావిస్తున్నారు. రెండు లక్షలు అంటే చిన్న మొత్తం కాదు. రైతు కుటుంబాలకు ఎన్నో సమస్యల పరిష్కారం చేస్తాయి. ఈ నిర్ణయంతో రేవంత్ రెడ్డి ఇమేజ్ ఆమాంతం పెరిగిందనే చెప్పాలి. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డునే చూస్తున్నారు. ఈ కారణంగా ఒకే కుటుంబం లో ఇద్దరు లబ్దిదారులు అయ్యే అవకాశం ఉండదు. చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పటికీ మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని చెప్పాలి. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మూడు నెలల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో రేవంత్ ఏమీ చేయలేకపోయారు. మిగిలిన నాలుగు నెలల సమయంలో ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. కానీ ఆయన ఉద్యోగాల భర్తీ, పరీక్షల విషయంతో పాటు శాంతిభద్రతలు..ఇతర విషయాల్లో విమర్శలు ఎదుర్కొంటున్నారు. పరీక్షలను వాయిదా వేయాలని పట్టుబడుతున్న విద్యార్థుల డిమాండ్ వెనక ఎవరున్నారన్నది అందరికీ తెలిసిందే. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న నగదు తో పాటు మరికొన్ని పథకాలు అమలు చేయాల్సి ఉంది. రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి అన్యాయం జరగనివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీ అమలుతో సమర్థత చాటుకున్నారు. అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాలకు ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోంది. రైతుల రుణమాఫీకి దాదాపు రూ.31వేల కోట్లు అవసరం ఉందని అంచనా ఉండగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పక్కా ప్రణాళికలతో ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసేలా చర్యలు చేపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని నిరూపించుకున్న ఘనత దక్కించుకున్నారు.

# కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ !



ఒక్కో హామీని నెరవేర్చుకుంటూ వెళుతున్న కారణంగా కాంగ్రెస్ మెల్లగా పట్టాలకు ఎక్కుతోంది. కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ వస్తోంది. ఒక్కో హామీని నెరవేర్చే క్రమంలో అత్యంత ముఖ్యమైన రుణమాఫీని ఎట్టకేలకు పట్టాలకు ఎక్కిస్తున్నారు. అలాగే మిగతా హామీలకు కూడా గ్యారెంటీ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే అంతర్గ శతృత్వం లేకుండా మంత్రులంతా కలసి నడుస్తున్నారు. అభివృద్ధి సంక్షేమం సమపాళ్లుగా ముందుకు సాగుతున్నారు. రైతురణమాఫీ కీలక అడుగుగా భావించాలి. లక్ష వరకు రుణాలకు నేడు ఖాతాల్లో జమ కానున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన రుణమామీ నెరవేరలేదు. పదేళ్ల పాటు డొల్ల మాటలతో, మసిపూసి మారేడుకాయ చేశారు. అయినా ఒక్కో అవినీతి బయటపడుతున్న కొద్దీ కాంగ్రెస్‌పై ఎదురుదాడి తో తమ అవినీతి, అక్రమాలను, బంధుప్రీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఏపని చేసినా విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. ఇకపోతే రుణమాఫీకి స్పష్టమైన విధానాలు ప్రకటించారు. రతుభరోసా విషయంలో కూడా స్పష్టమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. రైతురుణ మాఫీ విషయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్న సిఎంగా రేవంత్ ముందుంటారు. అందులోనూ అర్మలకే రుణమాఫీ ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయం. పంట రుణాల మాఫీ విషయంలో రేషన్‌కార్డు నిబంధనపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. పాస్‌బుక్ ఆధారంగానే రూ.2లక్షల రుణమాఫీ ఉంటుందని వెల్లడిం చారు. కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్‌కార్డు నిబంధన పెట్టినట్లు చెప్పారు. ఈ నెల 18న రూ.లక్ష లోపు తొలుత రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు.సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. రుణమాఫీ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువలైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది. అయితే తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నట్టు ప్రకటించటంతో విపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. రేషన్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు ప్రమాణికంగా రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపింది. అయితే..రుణమాఫీ మార్గదర్శకాల విడుదల అనంతరం రాజకీయాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి.. షరతుల్లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి ఇదేంటంటూ అటు బీఆర్ఎస్ ..ఇటు బీజేపీ .. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అవుతున్నాయి.. రైతులను రెచ్చగొడుతున్నాయని.. అర్హులందరికీ రుణమాఫీ చేసి తీరుతామని అధికార పార్టీ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ సైతం క్లారిటీ ఇచ్చారు. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ.2లక్షల పంట రుణమాఫీ చేస్తామన్నారు. కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబంధన పెట్టామన్నారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకుంటే బ్యాంకర్ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడిచింది. ఇదిలావుంటే రుణమాఫీ మార్గదర్శకాలపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.. ఆంక్షల పేరుతో రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని.. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవడం సరికాదంటూ పేర్కొంది. షరతులు లేకుండా రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొత్తంగా రుణమాఫీ ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని.. పీఎం కిసాన్ నిబంధనలు వర్తింపుతో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. పీఎం కిసాన్ రూల్స్‌తో సగం మంది రైతులకే మాఫీ జరుగుతుందన్నారు. రైతుల సంఖ్యను కుదించడమే..ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోందని అన్నారు. మొత్తంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పక్కాగా కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు.

# అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు కరోనా

### ఐసోలేషన్‌లో ఉన్నట్లు అధికారిక ప్రకటన

### ఆరోగ్యంగానే ఉన్నట్లు బైడెన్ వెల్లడి




**వాషింగ్టన్,జూలై18:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు కోవిడ్-19 సోకింది. ఈ మేరకు వైట్‌హౌస్ సమాచారం ఇచ్చింది. బైడెన్‌లో కోవిడ్ -19 లక్షణాలు కనిపించాయి. త్వరగా కోలుకుని తిరిగి వస్తారు, ప్రస్తుతం క్వారంటెన్‌లో ఉన్న ఆయన, తన పనిని కొనసాగిస్తారని అధికారిక ప్రకటనలో తెలిపింది. 81 ఏళ్ల జో బైడెన్ బుధవారం కోవిడ్ పాజిటివ్ పరీక్షించారు. దీంతో సెల్ఫ్ ఐసోలేషన్ కోసం డెలావేర్‌లోని తన బీచ్ హౌస్‌కు వెళ్లారు. దీనికంటే ఒక రోజు ముందు, లాస్ వెగాస్‌లో జరిగిన నేషనల్ కన్వెన్షన్‌లో బైడెన్ పాల్గొన్నారు. యుఎస్ ప్రెసిడెంట్ పూర్తిగా వ్యాక్సిన్ తీసుకున్నారని, కోవిడ్ -19 బూస్టర్ డోస్ కూడా పొందారని వైట్ హౌస్ తెలిపింది. ఇటీవలి బూస్టర్ మోతాదు సెప్టెంబర్ 2023లో అందించినట్లు వెల్లడించింది. ఆ తర్వాత కూడా అతనికి కోవిడ్ సోకింది. అయినప్పటికీ, కోవిడ్ లక్షణాలు చాలా తేలికపాటివిగా ఉన్నట్లు, త్వరలోనే కోలుకుంటారని వైట్ హౌజ్ వర్గాలు పేర్కొన్నాయి. తనకు కోవిడ్ సోకినట్లు అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫామ్ ఎక్స్‌లో తెలిపారు. 'కోవిడ్ -19 బారిన పడ్డాను, కానీ నేను క్షేమంగా ఉన్నాను, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు. ఈ వ్యాధి నుండి కోలుకునేందుకు ఒంటరిగా ఉంటాను. ఈ సమయంలో కూడా అమెరికన్ ప్రజల కోసం పని చేస్తాను అని తెలిపారు. తాను స్వల్ప అస్వస్థతకు మాత్రమే గురయ్యానని బైడెన్ మరో ట్వీట్‌లో తెలిపారు. బైడెన్‌కు శ్వాసకోశ లక్షణాలు ఉన్నాయని అమెరికా అధ్యక్షుడి అధికారిక వైద్యులు వెల్లడించారు. జలుబు, దగ్గు, ఇతర సాధారణ రోగ లక్షణాలతో బాధపడుతున్నారని తెలిపారు. శ్వాస రేటు, ఊపిరి తీసుకునే రేటు, రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు అన్నీ సాధారణ స్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు. అక్షుఎఆ-19 పరీక్ష నిర్వహించడంతో పాజిటివ్ వచ్చిందని. అఆఅ మార్గదర్శకాలకు అనుగుణంగా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.కాగా, జో బైడెన్ చివరిసారిగా జూలై 2022లో కోవిడ్ బారిన పడ్డారు. ఇదిలావుంటే, అమెరికా సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, దేశంలో ఇటీవలి కాలంలో కోవిడ్ -19 కేసులు పెరిగాయి. గత వారంతో పోల్చితే జూలై 6తో ముగిసిన వారంలో 23.5 శాతం ఎక్కువ కోవిడ్ కేసులు నమోదయ్యాయని తాజా డేటా చూపుతోంది.

# లాయర్‌తో సమాధానం ఇచ్చిన రాజ్‌తరుణ్

### వ్యక్తిగతంగా హాజరు కాలేనని వెల్లడి

### మరోమారు నోటీసులు ఇచ్చే యోచనలో పోలీసులు



**హైదరాబాద్,జూలై18:** టాలీవుడ్ నటుడు రాజ్ తరుణ్ తన న్యాయవాది ద్వారా పోలీసులకు సమాధానం ఇచ్చారు. గురువారం పోలీసులు ఎదుట హాజరు కావాలన్న నోటీసులకు లాయర్ ద్వారా సమాధానం పంపారు. తాను అందుబాటులో లేనని విచారణకు హాజరు కాలేనని రాజ్ తరుణ్ తెలిపారు.కాగా వ్యక్తి గతంగా రాజ్ తరుణ్‌ను విచారణ చేయాలనుకుంటున్న పోలీసులు.. మరోసారి నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాల్లో రాజ్ తరుణ్ ప్రేమ..పెళ్లి వ్యవహారం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. నటి లావణ్య.. నటుడు రాజ్ తరుణ్, నటి మాల్వీ మల్హోత్ర, ఆమె సోదరుడిపై నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో రాజ్‌తరుణ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. గురువారం తమ ఎదుట విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా తెలుగు రాష్టాల్లో, టాలీవుడ్ ఇండస్ట్రీలో పెను సంచలనం సృష్టిస్తున్న హీరో రాజ్ తరుణ్.. హీరోయిన్లు లావణ్య, మాల్వీ మల్హోత్రా కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తుండగా.. తాజాగా ఊహించని రీతిలో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. ఇప్పటి వరకూ రాజ్ తరణ్ వర్సెస్ లావణ్యగా కేసు నడవగా సంచలన విషయాలే వెలుగుచూశాయి. అయితే.. మాల్వీ మల్హోత్రా గురించి షాకింగ్ విషయాలు వెలుగు చూడటంతో మరోసారి ఈ కేసు వ్యవహారం ఇండస్ట్రీలో బర్నింగ్ టాపిక్ అయ్యింది. మాల్వీ మల్హోత్రాపై ప్రొడ్యూసర్ యోగేష్ తల్లి సంచలన ఆరోపణలు చేశారు. మాల్వీ బండారం మొత్తం యోగేష్ తల్లి బయటపెట్టారు. యోగేష్‌ని ట్రాప్ చేసి తమ ఆస్తి కాజేసిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమ పేరుతో తన కుమారుడి జీవితాన్ని మాల్వీ నాశనం చేసిందన్నారు. తప్పుడు కేసుతో యోగేష్‌ను జైలుకు పంపిందంటూ ఆమె ఆరోపించారు. నాలుగేళ్లుగా మాల్వీ ఇబ్బంది పెడుతోందంటూ కంటతడి పెట్టారు. 2020లో ముంబైలో ఉన్నప్పుడు మాల్వీపై యోగేష్ కత్తితో దాడి చేసిన ఘటన అందరికీ గుర్తుండే ఉంటుంది. మాల్వీ పెళ్లికి ఒప్పుకోవట్లేదని దాడి చేశాడంటూ అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. నాడు జరిగిన అన్ని విషయాలు మీడియా వేదికగా వివరించడంతో పాటు.. మాల్వీ-యోగేష్ కాల్ లిస్ట్ కూడా యోగేష్ తల్లి బయటపెట్టడంతో ఈ కేసులో మరో ట్విస్ట్ చోటుచేసుకున్నట్లు అయ్యింది. ఈ సంచలన ఆరోపణలపై ఇంతవరకూ రాజ్ తరుణ్ కానీ.. మాల్వీ కానీ స్పందించలేదు.

# జగన్నాథ ఆలయంలో రాజకోట రహస్యం

### ఎన్నో విశేషాలకు నిలయం పూరీక్షేత్రం

**భువనేశ్వర్,జూలై18:** భారతీయ సంస్కృతిలో అదో అద్భుతం. అలాంటి పుణ్యక్షేత్రం ఇప్పుడు అపూర్వమైన భాండాగారాంతో ప్రపంచం దృష్టిని ఆకర్శిస్తోంది. రత్నభాండాగారాన్ని తెరిచి, రహస్య ప్రదేశాలకు తరలించారు. ఇందులో సొమ్ము ఎంతటి విలువ కలిగి ఉందో అన్నది చర్చగా మారింది. నిజానికి పూరీ క్షేత్రం అంతా అద్భుతమే. పౌరాణిక- చారిత్రిక ప్రాధాన్యం కలిగిన పుణ్యక్షేత్రం. పూరీ. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఒకానొక దివ్యయాత్రా ధామం. అక్కడ విగ్రహం నుంచి ప్రసాదం వరకూ అంతా విశిష్టమే. ఆషాడ మాసంలో జరిగే జగన్నాథ రథయాత్ర మహిమ కూడా అలాంటిదే. మన సంస్కృతీ- సంప్రదాయాల కూ ఇక్కడి యాత్రకూ సంబంధమేంటి? జగన్నాథుడు దేవేరులతో కాక సోదర-సోదరీ మణులతో దర్శనమిస్తాడు ఎందుకు.. వైష్ణవాలయాల్లో పూరీ జగన్నాథ్ కి విశిష్ట స్తానముంది. ఆదిశంకరుల వారి దృష్టిలో ఈ క్షేత్రానికి విశేష ప్రాముఖ్యత వుంది. 17వ శక్తి పీఠంగా ఇక్కడి విమలాదేవి పూజలందు కుంటోంది. శివకేశవ తత్వానికి ప్రతీక. వైష్ణవ శక్తికి కేంద్రంగా భక్తుల నీరాజనాలందుకుంటోన్న వైభవ క్షేత్రం పూరీ. ప్రతి హిందువూ తన జీవితకాలంలో ఒక్కసారైనా దర్శించి తీరాలనుకునే ఒకానొక దివ్యధామం. చార్ ధామ్ క్షేత్రాల్లో అత్యంత ప్రధానమైంది.జగన్నాథ రథయాత్ర విశేషాల సమాహారం. అందులో ప్రతిదానికీ ఓ వైశిష్ట్యం వుంది. రథయాత్రలో జగన్నాథుని రథాన్ని 'నందిఘోష్' గా వ్యవహరిస్తారు. ఎరుపు, పసుపు రంగులతో చేయబడిన దివ్య వస్త్రాలతో అలంకరించబడిన ఈ రథం 45 అడుగుల ఎత్తు కలిగి ఉంటుంది. దీనికి పదహారు చక్రాలుంటాయి. బలభద్రుడి రథాన్ని 'తాళ్‌ధ్వజ్' పేరుతో పిలుస్తారు. ఎరుపు, ఆకుపచ్చ రంగులతో ఉన్న దివ్య వస్త్రాలతో దీన్ని అలంకరిస్తారు. దీని ఎత్తు 44 అడుగులు. తాళ ధ్వజ్ కు 14 చక్రాలు ఉంటాయి. అదేవిధంగా సుభద్రాదేవి రథాన్ని 'దర్ప దళన' అంటారు. ఈ రథానికి 12 చక్రాలుంటాయి. జగన్నాథుడు ఎన్ని ఆటంకాలనైనా దాటుకుని తన భక్తజనాన్ని కలుసుకోడానికి పెద్ద పెద్ద చక్రాలను రథానికి పూన్చుకుని అంగరంగ వైభవంగా వస్తాడు. అందుకే వాటికి 'జగన్నాథ రథచక్రాల్' అన్న పేరొచ్చింది. పూరీ జగన్నాథ ఆలయ గోపురపు అంచు మీద.. సుదర్శన చక్రం దర్శనమిస్తుంది. ఇది నారాయణ రూపంలో నాలుగోది. దీనిపై ఒక పసుపు జెండా ఎగురుతూ కనిపిస్తుంది. దీనిలోని ఎరుపు గుర్తు జగన్నాథుడు ఆలయంలోనే వున్నాడని సూచిస్తుందని భావిస్తారు. పూరీ ఎంతటి ప్రసిద్ధ క్షేత్రమంటే, ఇప్పటి వరకూ ప్రతి హైందవ మతాచార్యుడూ ఈ క్షేత్ర దర్శనం చేశారు. ఒక్క మాధవాచార్యులు తప్ప.. ఈ క్షేత్రాన్ని ప్రముఖ ఆచార్యులందరూ దర్శించారు. ఆదిశంకరాచార్యులు ఇక్కడ గోవర్ధన మతాన్ని స్థాపించారు. అలాగే రామానుజాచార్య, నింబర్కాచార్యులతో పాటు గుడియ వైష్ణవ మతానికి చెందిన అనేక మతాలను ఇక్కడ చూడవచ్చు.

# డిసెంబర్‌లో కన్నప్ప విడుదల

## పుష్ప-2తో పోటీకి సన్నద్ధం




మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకుడు. భారీ బడ్జెట్, పలువురు ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించిన ఈ సినిమా విడుదల కోసం సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా విష్ణు పెట్టిన పోస్ట్‌తో రిలీజ్‌పై కారిటీ వచ్చింది. 'డిసెంబరు 2024' అని ఆయన ట్వీట్ చేశారు. కన్నప్ప హ్యాష్‌ట్యాగ్ జోడించారు. విడుదల తేదీని త్వరలోనే ప్రకటించే అవకాశాలున్నాయి. 'పుష్ప 2' డిసెంబరు 6న రిలీజ్ చేయనున్నట్టు టీమ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. 'కన్నప్ప' డిసెంబరు మూడు,నాలుగో వారంలో విడుదలయ్యే అవకాశాలున్నాయని సినీ వర్గాల సమాచారం. ఈ పాన్ ఇండియా చిత్రంలో ప్రీతి ముకుందన్ హీరోయిన్. ప్రభాస్, అక్షయ్ కుమార్, శరత్‌కుమార్, మోహన్‌లాల్ తదితరులు ఈ సినిమాలో సందడి చేయనున్నారు. విష్ణు.. తిన్నడు పాత్ర పోషించారు. అధిక భాగం షూటింగ్ న్యూజిలాండ్‌లో జరిగింది. కన్నప్ప భక్తి చిత్రం మాత్రమే కాదని, అదొక చరిత్ర అని మోహన్ బాబు ఓ సందర్భంలో అన్నారు. ఈ చిత్రానికి ఆయన నిర్మాతగా వ్యవహరించడంతో పాటు ఓ కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా టీజర్ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రదర్శితమైన సంగతి తెలిసిందే. ఇటీవల సోషల్ మీడియాలోనూ విడుదలై, ప్రేక్షకులను అలరించింది.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా హాలీవుడ్ లెవల్లో ఉన్న ఈ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ సినిమాను డిసెంబర్‌లో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.ఒకవేళ ఇదే నిజమైతే మంచు విష్ణు భారీ సాహసం చేయబోతున్నాడు. ఎందుకంటే ఇప్పటికే డిసెంబర్‌ను బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ బుక్ చేసుకుంది. ముఖ్యంగా టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప ది రూల్ రాబోతుంది. డిసెంబర్‌లో ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. అయితే ఈ సినిమాకు పోటిగా కన్నప్పను దించడం అనేది సాహసంతో కూడుకున్న పని అని ఇది కన్నప్పకు ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. కాగా కన్నప్ప విడుదల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




# తేజస్ కంచర్ల విభిన్నమైన చిత్రం

## ఉరుకు పటేల టైటిల్ రోల్‌తో మూవీ



హుషారు' వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన నటుడు తేజస్ కంచర్ల ఇప్పుడు మరింతగా ప్రేక్షకులకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం తేజస్ చేస్తున్న 'ఉరుకు పటేల' చిత్రం.. ప్రేక్షకులకు ఆయనని మరింత దగ్గర చేస్తుందని ఎంతో నమ్ముతున్నారు. తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. 'గెట్ ఉరిక్డ్÷డ్' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. ఈ ఫస్ట్ లుక్‌తో పాటు చిత్ర వివరాలను తాజాగా మేకర్స్ తెలియజేశారు. ముందుగా ఈ పోస్టర్‌ను గమనిస్తే.. తేజస్ కంచర్ల పరిగెడుతుంటే అతని వెనుక కత్తిని ఎవరో విసిరేసినట్లు కనిపిస్తుంది. మరో వైపు మంగళసూత్రం, పోస్టల్ బ్యాలెట్ పేపర్, పాల క్యాన్ అన్నీ కనిపిస్తున్నాయి. ఇది గ్రామీణ నేపథ్యంలో భావోద్వేగాల ప్రధానంగా సాగే చిత్రమని ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే తెలుస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని కలిగించేలా ఉంది. ఈ సినిమాలో ప్రేక్షకులకు కావాల్సిన అన్ని అంశాలు ఉంటాయనే దానికి సింబాలిక్‌గా పోస్టర్‌ని డిజైన్ చేశారు. అలాగే ఈ టైటిల్‌కు మాదిరిగానే.. సినిమా కూడా ఉరుకే ఉరుకు అన్నట్లుగా ఉంటుందనేలా ఈ ఫస్ట్ లుక్ క్లారిటీ ఇచ్చేస్తోంది. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను ఈ 'ఉరుకు పటేల' సినిమాను నిర్మిస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ సినిమాకు ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఇప్పటికే సినిమా చిత్రీకరణ పూర్తయ్యిందని.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని, త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తామని ఈ సందర్భంగా చిత్రయూనిట్ తెలియజేసింది.

# సెప్టెంబర్‌లో సైమా అవార్డుల ప్రదానం

## జైలతర్‌తో పోటీ పడుతున్న దసరా నాని



సౌత్ ఇండియా ఇంటర్నేషనల్ మూవీ అవార్డు సైమా అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సెప్టెంబరు 14, 15వ తేదీల్లో దుబాయ్ వేదికగా జరుగనుంది. ఇప్పటికే ఈ అవార్డుల కోసం పోటీ పగుతున్న చిత్రాలు, నటీనటులు, టెక్నీషియన్ల జాబితా తాజాగా వెల్లడైంది. అయితే ఇందులో సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్' ఏకంగా 12 విభాగాల్లో, తెలుగులో నాని నటించిన దసరా 11 విభాగాల్లో, హయ్ నాన్న 10 విభాగాల్లో, మలయాళంలో టోవినో థామస్ నటించిన 2018, కన్నడలో దర్శణ్ నటించిన కాటేరా 8 విభాగాల్లో సైమా అవార్డుల కోసం పోటీ పడుతుండడం విశేషం. తెలుగులో ఉత్తమ చిత్రం జాబితాలో దసరా, బలగం, బేబీ, భగవంత్ సింగ్ కేసరి, హాయ్ నాన్న , విరూపాక్ష చిత్రాలు ఉండగా. ఉత్తమ నటులు జాబితాలో చిరంజీవి, బాలకృష్ణ, నాని, ధనుష్, సాయి ధరమ్ తేజ్ పోటీ పడుతున్నారు. ఉత్తమ కథానాయికల జాబితాలో శ్రీలీల, సంయుక్త, పాయల్ రాజ్ పుత్, కీర్తి సురేశ్, శృతి హసన్, మృణాల్ ఠాకూర్ ఉన్నారు. ఉత్తమ దర్శకులుగా అనీల్ రావిపూడి, గోపీచంద్, సాయి రాజేశ్, బాబీ, కార్తీక్ దండు ఉన్నారు. ఉత్తమ సోర్టింగ్ యాక్టర్స్‌గా బ్రహ్మానందం, రవికృష్ణ, అంగద్ బేడీ, విరాజ్ అశ్విన్, పృథ్వీరాజ్ సుకుమారన్, దీక్షిత్ శెట్టి ఉన్నారు. తమిళంలో ఉత్తమ చిత్రం జాబితాలో నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన 'జైలర్', మారి సెల్వరాజ్ దర్శకత్వంలో ఉదయనిధి, వడివేలు నటించిన 'మామన్నన్', లోకేశ్ కనగరాజ్ లియో, మణిరత్నం పొన్నియిన్ సెల్వన్-2, వెట్రిమారన్ దర్శకత్వం వహించిన విడుదలై వంటి చిత్రాలున్నాయి.

# అల్లు అర్జున్‌తో సుకుమార్ గొడవ పడ్డారా ?

## చిత్రం షూటింగ్ డిలేపై సర్వత్రా అనుమానాలు



ప్రస్తుతం టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రాలలో పుష్ప ఒకటి. బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రైజ్' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతుంది. టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రష్మిక కథానాయికగా నటిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి గత రెండు రోజులుగా ఒక వార్త సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతుంది. దర్శకుడు సుకుమార్, అల్లు అర్జున్‌ల మధ్య ఉన్న రిలేషన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.ఆర్య సినిమాతో మొదలైన ఈ జర్నీ ఇప్పటివరకు కొనసాగుతుంది. అయితే తాజాగా వీరిద్దరి మధ్య గొడవ జరిగినట్లు తెలుస్తుంది. పుష్ప 2 షూటింగ్ చివరి దశలో ఉన్న క్రమంలో వీరిద్దరి మధ్య గొడవ జరిగినట్లు.. దీంతో అల్లు అర్జున్ సుకుమార్ మీద ఉన్న కోపంతో తన గడ్డం తీసేసి ట్రిప్‌కు చెక్కేసారని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే గడ్డం పెరిగే బన్నీ షూటింగ్‌కు వచ్చేలోపు సుకుమార్ ట్రిప్‌కు వెళ్లబోతున్నాడని తెలుస్తుంది. దీంతో ఈ విషయం నిజామా కాదా అనేది తెలియాలంటే చిత్రబృందం ప్రకటించేవరకు ఆగాల్సిందే. మరోవైపు వీరి గొడవ వలన ఈ షూటింగ్ వాయిదా పడిందని ఇప్పటికే ఆగష్టు నుంచి డిసెంబర్‌కు వాయిదా పడిన ఈ చిత్రం డిసెంబర్‌లో అయిన విడుదల అవుతుందా లేదా 2025 లోకి వెళుతుందా అనేది తెలియాల్సి ఉంది. మరోవైపు ఈ మూవీ షూటింగ్ జూలై ఎండింగ్ నాటికి ముగించాలని అల్లు అర్జున్ ఆర్డర్ వేసినట్లు సమాచారం. అయితే షూటింగ్ పూర్తి కావడానికి ఇంకో నెల సమయం పడుతుందని. ఇప్పటికే కొన్ని ఎపిసోడ్‌లను సుకుమార్ రీడిజైన్ చేసినట్లు తెలుస్తుంది. దీంతో ఈ షూటింగ్ ఎఫెక్ట్ పడినట్లు సమాచారం. మరోవైపు వీఎఫ్ఎక్స్ వర్క్ విషయంలో సుకుమార్ కన్విన్స్ కాకపోవడంతో అవి పూర్తి కావడానికి ఎక్కువ సమయం పడుతుందని తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# మహేశ్‌బాబు పుట్టిన రోజు

## ఆగస్ట్ 9న మురారి రీ రిలీజ్‌కు న్నాహాలు




మహేష్ బాబు పుట్టినరోజైన ఆగస్టు 9న అభిమానులు తమ అభిమాన నటుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుతూ ఉండటం ఆనవాయితీ. అయితే ఈ సంవత్సరం మహేష్ బాబు అభిమానులు రాజమౌళితో సూపర్ స్టార్ చెయ్యబోయే సినిమా గురించి ఏదైనా సమాచారం ఆరోజు ఇస్తారేమో అని ఎదురు చూస్తున్నారు. కానీ అటువంటిదేమీ ఉండకపోవచ్చు అని తెలుస్తోంది. ఎందుకంటే ఆ సినిమా ఇంకా ప్రీ ప్రొడక్షన్ స్టేజ్ లోనే వున్నట్టుగా భోగట్టా, అందుకని ఆ సినిమా నుండి ఎటువంటి అప్డేట్ ఉండకపోవచ్చు అని అంటున్నారు. అయితే ఆగస్టు 9 న మహేష్ అభిమానులు ఇంకో విధంగా సంబరాలు చేసుకోవచ్చు. 'మురారి' సినిమాని ఆగస్టు 9న మళ్ళీ థియేటర్స్ విడుదల చేస్తున్నారు. మహేష్ బాబు కెరీర్ తొలినాళ్లలోనే దర్శకుడు కృష్ణ వంశి తో పనిచేసే అవకాశం దక్కింది. కృష్ణ వంశి, మహేష్ బాబు కాంబినేషన్ లో వచ్చిన 'మురారి' సినిమా మహేష్ బాబు కెరీర్ లో ఒక కీలకమైన సినిమాగా చూపొచ్చు. ఇందులో మహేష్ బాబు నటన అత్యుత్తమంగా ఉంటుంది. ఈ సినిమా అప్పట్లో విజయవంతమైన సినిమా. నందిగం రామలింగేశ్వర రావు నిర్మాత. మహేష్ బాబు కథానాయకుడిగా నటించడం మొదలు పెట్టిన తరువాత 'మురారి' అతనికి నాలుగో సినిమా. ఈ సినిమాలో పాటలు అన్నీ పెద్ద విజయం సాధించాయి. మణిశర్మ సంగీతం ఈ సినిమాకి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే సినిమా కుటుంబ సమేతంగా చూసే సినిమా కూడాను. కృష్ణవంశి అత్యద్భుతంగా తెరకెకెక్కించిన సినిమాలలో 'మురారి' ఒకటి. ఇందులో సోనాలి బెంద్రే కథానాయికగా నటించింది. సత్యనారాయణ, ప్రసాద్ బాబు, శివాజీ రాజా, చిన్నా, అల్లరి రవి బాబు, గొల్లపూడి, రఘుబాబు లాంటి నటీనటులు చాలామంది వుంటారు. లక్ష్మి ఇందులో మహేష్ బాబు తల్లిగా ఒక ముఖ్యమైన పాత్రలో నటించగా, సుకుమారి అనే మలయాళం నటి మహేష్ బాబు నాయనమ్మగా ఇంకో ముఖ్యపాత్రలో కనపడతారు. అందరూ ఎంతో సహజసిద్ధంగా నటించి మెప్పించిన ఈ 'మురారి' సినిమా ఆగస్టు 9న మహేష్ జన్మదిన సందర్భంగా మళ్ళీ థియేటర్స్ లో విడుదలవుతోంది. అభిమానులు ఈ సినిమాతో మహేష్ జన్మదిన వేడుకల్ని సంబరంగా జరుపుకోవచ్చు అని అనుకుంటున్నారు.

# ఫిల్మ్ సిటీలో శరవేగంగా తండేల్ చిత్రీకరణ

నాగచైతన్య, లేడీ పవర్‌స్టార్ సాయి పల్లవి రెండోసారి తెరపై సందడి చేయడానికి సిద్ధమయ్యారు. వీరిద్దరూ జంటగా 'తండేల్' సినిమా తెరకెక్కుతోంది. చందు మొండేటి దర్శకుడు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. ప్రధాన పాత్రధారులపై కీలకమైన టాకీ పార్టును తెరకెక్కిస్తున్నారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో నాగచైతన్య, సాయిపల్లవి డీగ్లామర్ పాత్రల్లో నటిస్తున్నారు. పాత్రలు వేషం, సంభాషణలు అత్యంత సహజంగా ఉంటాయని, భారీ హంగులతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి పంచుతుందని సినీ వర్గాలు తెలిపాయి. 'విరాటపర్వం', 'గార్గి' చిత్రాల్లో నటనకుగానూ ఉత్తమ నటిగా రెండు ఫిల్మ్‌ఫేర్ పురస్కారాల్ని సొంతం చేసుకున్నారు సాయిపల్లవి. ఈ సందర్భంగా



ఆమెని 'తండేల్' సినిమా సెట్లో ఆ చిత్రబృందం సత్కరించింది.

# మమ్ముట్టితో జతకట్టిన నయనతార

## మళయాళ మూవీలో తళుక్కుమననున్న తార



ఈ ఏడాది ప్రారంభంలో 'భమయుగం'తో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ఆకట్టుకున్నారు.ఆ చిత్రంతో మరోసారి తనను తాను సరికొత్తగా ఆవిష్కరించుకున్నారు. ఆ తర్వాత 'టర్బో' చిత్రంతో హంగామా చేశారు. ప్రస్తుతం మరో మూడు మలయాళ చిత్రాలతో బిజీగా ఉన్నారు. తాజాగా గౌతమ్ వాసుదేవ్ మీనన్ దర్శకత్వంలో ఓ చిత్రాన్ని పట్టాలెక్కించారు. మలయాళంలో ఆయన దర్శకత్వం వహిస్తున్న తొలి చిత్రమిది. మమ్ముట్టి నిర్మాణంలో తెరకెక్కుతోంది. ఇటీవల ఈ చిత్రం షూటింగ్ ప్రారంభించారు. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తోంది, మమ్ముట్టితో ఆమె నటిస్తున్న మూడో చిత్రమిది. గౌతమ్ మీనన్ ఎంచుకునే కథలు భిన్నంగా ఉంటాయి. ప్రేమకథలు తెరకెక్కించడంతో మాస్టర్ అయిన మీనన్ ఈసారి ఎలాంటి కథ ఎంచుకున్నారన్నది, నయన, మమ్ముట్టి జంట తెరపై ఎలా కనిపిస్తారనేది కూడా ఆసక్తికరంగా ఉంది.అనంత్ అంబానీ, రాధిక మర్చెంట్‌ల వివాహానికి హాజరయ్యారు నయనతార, విఘ్నేశ్ శివన్ దంపతులు.

**Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794**